తీన్మార్
తెలుగు దినపత్రిక

# నియామకాలపై దృష్టి పెట్టాలి

నీళ్లు, నిధులు, నియామకాలు.. ఈ మూడు లక్ష్యాలపై ఏర్పాటైంది తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావొస్తున్న తరుణంలో నియామకాల అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. తెలంగాణలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు నియామకాల సమస్యనే ప్రధాన అజెండాగా తీసుకున్నాయి. గత నెల రోజులుగా ప్రతిపక్షాలు సైతం ఇదే అంశంలో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. నవంబర్ 30న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ నిరుద్యోగం, నియామకాల అంశం ప్రధాన ప్రచార అస్త్రంగా మారింది. దాదాపు 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఏడాది కిందట బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. వరుస నోటిఫికేషన్లను టిఎస్‌పిఎస్‌సి, పోలీసు నియామక మండలి విడుదల చేశాయి. ఈ క్రమంలో రెండు నెలల కిందట వెలుగు చూసిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ల లీకేజీ వ్యవహారం నియామకాల ప్రక్రియను కీలక మలుపు తిప్పింది. దీని తర్వాత రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు నిరుద్యోగుల అంశం మీద ప్రభుత్వంపై గళమెత్తడం ప్రారంభించాయి. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో యువ సంఘర్షణ సభ నిర్వహించి యూత్ డిక్లరేషన్ ప్రకటించి తాము అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబరు 17లోపు నియామకాలు పూర్తి చేయడం, సెంట్రలైజ్డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ఏర్పాటు, ప్రతి జిల్లాలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు, ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేటు కంపెనీల్లో తెలంగాణ యువతకు 75 శాతం ఉద్యోగాలు ఇలా వివిధ అంశాలతో డిక్లరేషన్ ప్రకటించింది. అయితే నిరుద్యోగుల డిక్లరేషన్ వెనుక ఓట్లు ఒక్కటే కాదు, నిరుద్యోగుల సమస్యలను ఎత్తి చూపాలనే అజెండా ఉంది. తెలంగాణ ఏర్పాటు వెనుక మూడు ఉద్దేశాలు ఉన్నాయనుకుంటే నిధులన్నీ నీళ్ల కోసమే ప్రభుత్వం ఖర్చు చేసింది. కానీ నియామకాలను పట్టించుకోలేదు. దీని వల్ల నిరుద్యోగ యువత ఆందోళనలో వున్నారు. వారికి భరోసా కల్పించడం కోసమే కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ తెచ్చింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ, బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ తరపున 2019లో జరిపిన సర్వే ప్రకారం 20 లక్షల మంది గ్రాడ్యుయేట్లు తెలంగాణలో ఉన్నట్లు అంచనా. ఇప్పుడు ఆ సంఖ్య 25 లక్షలకు చేరిందని రాజకీయ పార్టీలు వేసుకుంటున్న అంచనా. వీరితో పాటు ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ దశలో మరో 5 లక్షల మంది ఉంటారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2022 గణాంకాల ప్రకారం తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు 34 శాతంగా ఉంది. ఈ విషయంలో తెలంగాణ కంటే ఎపి సహా 13 రాష్ట్రాలలో నిరుద్యోగ రేటు తక్కువగా ఉంది. తెలంగాణలో పట్టణ ప్రాంతాలకు వచ్చేసరికి నిరుద్యోగ రేటు 65 శాతంగా ఉన్నట్లు ఆర్‌బిఐ అంచనా వేసింది. అంతకు ముందు 2019- 20 ఏడాదిలో 97 శాతంతో పోల్చితే ఇది తక్కువగా ఉంది. తెలంగాణ కంటే 16 రాష్ట్రాలల్లో నిరుద్యోగ రేటు తక్కువగానే ఉంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 80,039 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు గతేడాది మార్చి 9న అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. మరో 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన ఫైలుపై ఇటీవల కొత్త సెక్రటేరియట్ ప్రారంభోత్సవం రోజున ముఖ్యమంత్రి కెసిఆర్ సంతకం చేశారు. ప్రకటించిన 80,039 ఉద్యోగాలల్లో ఏ మేరకు భర్తీ చేశారన్నది తెలీదు. ప్రభుత్వ రంగంలో 2 లక్షల 20 వేల ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో 22 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. గత తొమ్మిదేళ్లలో తెలంగాణను ఉపాధి కల్పనలో నంబర్ వన్ స్థానంలో నిలిపాం. నిరుద్యోగాన్ని పెంచి పోషించినందుకు కాంగ్రెస్, బిజెపిలే క్షమాపణలు చెప్పాలి అని ముఖ్యమంత్రిగా అప్పుడు కెసిఆర్ అన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారం కారణంగా గ్రూప్-1 ప్రిలిమ్స్, ఎఇ, డిఎఒ పరీక్షలను రద్దు చేయగా, మరికొన్ని పరీక్షలను వాయిదా వేశారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులందరూ అప్పట్లో భాగస్వాములైంది నియామకాల కోసమే. ఏళ్ల తర్వాత జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చినా లీకేజీ వ్యవహారంతో నియామకాలు సరిగా జరగలేదు. వీటికి పరిష్కారం దొరకాలంటే అసలు టిఎస్‌పిఎస్‌సిలో రాజకీయ జోక్యం ఉండకూడదు. పైరవీల అవకాశం లేకుండా శాశ్వత ఉద్యోగులను నియమించాలి. అనుభవం ఉన్న వారిని నియమించి నోటిఫికేషన్లు జారీ చేసి పరీక్షలను నిర్వహించాలి. తల్లిదండ్రులు అప్పులు తెచ్చి పిల్లలను కోచింగ్‌కు పంపిస్తున్నారు. నిరుడు ప్రకటించిన ఉద్యోగ నియామక ప్రకటనల్లో దాదాపు 17 వేల ఉద్యోగాలు పోలీసు శాఖవే ఉన్నాయి. అవి ముందుకు సరిగా సాగలేదు. నిరుద్యోగులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉంది. రాష్ట్రం ఏర్పడిన ఆరున్నరేండ్ల తర్వాత తొలి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నియామకం జరిగింది. దీనిని బట్టే మహిళల రక్షణ, వాళ్ల అభివృద్ధిపై మన చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది. నేడు రాష్ట్రంలో యాక్సిడెంట్లు, హత్యలు, అత్యాచారాలు ఇలా ఏ నేరం జరిగినా వాటిలో ఇతర కారణాలు ఓ వైపు అయితే సగానికి పైగా నిందితులపై లిక్కర్ ప్రభావం ఉంటోందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేరాలు తగ్గాలంటే ముందు లిక్కర్ కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు లిక్కర్‌ను ఆదాయం తెచ్చే మార్గంగా చూడకుండా ఆల్టర్‌నేటివ్స్ ఆలోచించాలి. తెలంగాణ వ్యాప్తంగా 17,634 బెల్ట్ షాపులున్నాయి. ఈ బెల్ట్ షాపులన్నీ మూసివేసేందుకు నడుం బిగించాలి. ఈ బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాల మూలంగానే రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు అధికమవుతున్నాయి. క్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపుల సంఖ్యను కూడా తగ్గించేలా ప్రభుత్వాన్ని కోరాలి. అలాగే మహిళలపై జరుగుతున్న దాడులకు మూలాలను గుర్తించి, అసలు ఆ నేరప్రవత్తి పెరగకుండా చేసేందుకు తీసుకోవాల్సిన చర్చలపై దృష్టి పెట్టాలి. సెమినార్లు, వర్క్ షాపులు నిర్వహించి మహిళల సమస్యల పట్ల సమాజంలో అవగాహన కల్పించాలి. పరిష్కార మార్గాలు సూచించాలి. ఇందులో ఏ పని జరగాలన్నా మహిళా కమిషన్‌కు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందాలి. నిరుద్యోగ సమస్యను రాజకీయ అవకాశాలను సృష్టించే సమస్యగా కాకుండా, ఉపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యతగా భావించాలి. ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను క్రమం తప్పకుండా భర్తీ చేయడం, ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ప్రాధాన్యత ప్రోత్సాహకాలు ఇవ్వటం, స్వయం ఉపాధి కార్యక్రమాలను చేపట్టడం నైపుణ్యాలను పెంచడం లాంటి చర్యల ద్వారా కొంత మేరకు నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించే అవకాశం ఉంది.

# ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా

**- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**
**- మాజీ ఎమ్మెల్యే ఆల ప్రజల సొమ్ము దోచుకొని దాచుకున్న అవినీతి సొమ్మంతా కక్కిస్తాం**
**- ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి గుండెలో గుబేల్**
**- సోనియా గాంధీ జన్మదినానికి ఉచిత బస్సు సౌకర్యం**
**- కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు**
**- చెక్ డ్యాములు కరివెన ప్రాజెక్టులో నాసిరక అవినీతిపై సమగ్ర విచారణ చేపిస్తాం**
**- 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ బీమా పథకం**
**- త్వరలో నియోజకవర్గంలో గుడ్ మర్నింగ్ దేవరకద్ర కార్యక్రమానికి రూపకల్పన**
**దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్)**



దేవరకద్ర ప్రతినిధి, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): ప్రజలకు సేవకుడిగా పనిచేస్తాన్నని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రజల సొమ్ము దోచుకుని దాచుకున్న అవినీతి సొమ్ము తినేదంతా కక్కిస్తాంమని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్) అన్నారు. మహబూబ్నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, చిన్న చింతకుంట మండలం, దామగ్నపూర్ గ్రామంలో తమ నివాసంలో విలేకరుల సమావేశంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకుడిగా పనిచేస్తానని జియంఆర్ అన్నారు. తన విజయానికి అహర్నిశలు కృషి చేసి, రెయింబవలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మరియు తన గెలుపులో భాగస్వాములైన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. అందులో భాగంగా రేపు తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన జిల్లాకు సంబంధించిన వ్యక్తి కావడం అదృష్టమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి తో మాట్లాడి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మాడల్ గా తీర్చుదిద్దుతామని తెలిపారు. నియోజకవర్గంలో గత పాలకులు నిర్మించిన నాసిరక చెక్ డ్యాములు, ఇటీవల వేసిన రోడ్డు పనుల్లో జరిగిన అవినీతిపై, కరివెన ప్రాజెక్టులో జరిగిన నాసిరక నిర్మాణాలపై, అవినీతిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. త్వరలో నియోజకవర్గంలో గుడ్ మర్నింగ్ దేవరకద్ర కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నామని గుడ్ మార్నింగ్ దేవరకద్ర పేరుతో వారంలో నాలుగు నుండి ఐదు రోజులు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి, ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కారం చేస్తామని జిఎంఆర్ తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**- శోకసంద్రంలో అగ్రహారం గ్రామస్థులు**



రాజన్న సిరిసిల్లా, ప్రతినిధి డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): ఎల్లారెడ్డిపేట మండలంలోని అగ్రహారం గ్రామనికి చెందిన యువకుడు గురువారం రాత్రి 8:30 గంటల సమయంలో పశువులకోరకు ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి వెళుతుండగా అవునూర్ పెట్రోల్ బంకు వద్ద ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో చెట్టును ఢీకొనిహో అనుమానస్పదంగా మృతి చెందాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం

ఆవునూరు శివారులోని పెట్రోల్ బంకు వద్ద ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన కూరాకుల పరుశురాములు (27) గురువారం రాత్రి వేళ 8:30 గంటల సమయంలో పశువుల దానకై ద్విచక్ర వాహనంపై ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామ శివారులో ఉన్నటువంటి రైసుమిల్ కి వెళుతుండగా వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో చెందాడని అగ్రహారం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మృతుడు కొన్ని రోజుల క్రితమే గల్ఫ్ నుండి వచ్చి తండ్రికి వ్యవసాయ పనులలో చేదోడు వాదోడుగా ఉంటూ తన పని తాను చేసుకునేవాడని రాత్రి ఎవరు గమనించకపోవడంతో ఉదయం పాదచారులు(మార్నింగ్ వాకర్స్) గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మంత్రి సీతక్క కి, ఎమ్మెల్యే వేముల వీరేశం కి శుభాకాంక్షలు

**- తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శంభాల వెంకటేశం**





భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్):ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తో పాటు ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి సీతక్క, శనివారం ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం ను యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు శంబాల వెంకటేశం శుక్రవారం కలసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేయడం లో మంత్రి మాకు సహకరించాలని కోరారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- న్యాయమూర్తులు, పోలీసు, జిల్లా పరిపాలన యంత్రాంగం మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష**
**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు**



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): డిసెంబర్ 30 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 30వ తేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కి సంబందించి జిల్లాలోని న్యాయమూర్తులు, పోలీసు, జిల్లా పరిపాలన యంత్రాంగం మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష మరియు సమన్వయ సమావేశాన్ని మరియు జిల్లాస్థాయి కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి కె.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.కవిత, యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు యం.రాజేష్ చంద్ర, యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, ట్రాఫ్ఫిక్ సిఐ.మధుసూదన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ధామోధర్ రెడ్డి, స్వామి, సత్యనారాయణ మరియు వర్చువల్ విధానములో రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్ న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ డిసెంబర్ 30వ తేది రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి పాల్గొన్న న్యాయమూర్తులకు మరియు అధికారులకు తగు సూచనలు చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో డిసెంబర్ 30వ శనివారం తేదీన ఉదయం 10.00 గం. ల నుండి సా 5.00గం. ల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని, ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలనా కేసులు, కుటుంబ తగాద కేసులు, అన్ని సివిల్ సంబంధిత కేసులు మరియు కోర్టుకు వరకు రాకుండ ఉన్న బ్యాంక్, టెలిఫోన్, చిట్ ఫండ్ బాకీ వివాదాలు ప్రి లిటిగెషన్ కేసుల ద్వారా పరిష్కరించబడునని, జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సివిల్ మరియు క్రిమినల్ కేసులు మొత్తంగా 4888, బి. ఎస్. ఎన్. ఎల్ కు సంబంధించి 421 కేసులు మొత్తంగా 5309 కేసులు పరిష్కారానికై గుర్తించటమైనదని, అన్ని కోర్టులకు ప్రత్యేకించి బెంచ్ లను ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రి-సిట్టింగుల ద్వారా ఆయా కోర్టుల పరిధిలలో పరిష్కార చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని, పోలీసు యంత్రాంగం మరియు న్యాయవాదులు కూడా ఈ లోక్ ఆదాలత్ లకు సహకరిస్తున్నారని తెలిపారు. డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ రాజీ పడతగు అన్ని క్రిమినల్ కేసుల పరిష్కారనికై ఇప్పటికే తగిన సూచనలు పోలీసు యంత్రాంగానికి ఇచ్చినట్లు తెలిపారు. డిఆర్ఓ. పద్మజా రాణి కోర్టులో పెండింగులో ఉన్న భూ సేకరణ కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ కేసులను కూడా కోర్టు ద్వారా పరిష్కరించటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ. మధుసూధన్ తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**- సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు**

ఆలేరు, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా ప్రారంభించి మాట్లాడారు. తమ గ్రామంలో ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండరాజ్ వెంకటేశ్వర రాజు**



ఆలేరు, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఆలేరులోని ఇందిరా కాంగ్రెస్ భవన్లో నిర్వహిస్తున్నందున ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతున్నందున కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ అనుబంధాల నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొండాజ్ వెంకటేశ్వర రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.


# ప్రభుత్వ భూమిలోని అక్రమ కట్టడాలను కూల్చివేత



**- ఆర్ఐ శ్రీలక్ష్మి**

జవహర్ నగర్, డిసెంబర్ 08(తీన్మార్ ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీరప్ప గుడి దేవాలయానికి ఆనుకొని ఉన్న భూమిలో శుక్రవారం ఉదయం తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ శ్రీలక్ష్మి అట్టి కట్టడాలను కూల్చివేశారు. సర్వేనెంబర్ 596 మరియు 621లో గల ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలను చేపట్టారు. భూ కబ్జా దారుల నుండి ప్రతిఘటన ఎదురవుతున్న ఆర్ఐ శ్రీలక్ష్మి ఎంతో ఓర్పుతో జెసిబి సాయంతో కూల్చి వేస్తున్నారు. భూ కబ్జాదారులను హెచ్చరించి ఈ సర్వే నెంబర్ లో ఎవరైనా కట్టడాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కెసిఆర్ ప్రజావాణి విడిపించాలని మరియు పూర్తి ఆరోగ్యంగా కోలుకోవాలి



**- టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య**

నేరేడుచర్ల, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): తెలంగాణ మూడవ శాసనసభ లో ప్రధాన పతిపక్ష పాత్రలో విశాల అనుభవశాలి అయిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వాణిని ప్రజల పక్షాన వినిపించ గలడనే సమయాన వారి ఇంట్లోనే గత రాత్రి ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకోవడం బాధకరమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య కేసీఆర్ ప్రమాదం పట్ల ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ తప్పిదాల పట్ల ఎత్తి చూపడం అనుభవాలను జోడించడం కేసీఆర్ వల్లే అగుననీ ఇట్టి ప్రమాదం తెలంగాణ ప్రజలకు తీరని నష్టమని జరుగబోయే శాసనసభ సమావేశాలు ఎంతో రసవత్తరంగా నడుస్తాయనే ఆలోచనలో ప్రజలు ఆశిస్తే కేసీఆర్ ప్రమాదంతో నిరాశకు గురయ్యారనీ వారు పేర్కొన్నారు. వారు త్వరగా కోలుకోవాలనీ భగవంతున్ని వేడుకున్నారు.

## రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం గర్వంగా ఉంది



పెబ్బేరు,డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం గర్వంగా ఉందని సీనియర్ జర్నలిస్ట్ బి.రమేష్ అన్నారు. 1983-84 సం,లో వనపర్తి కేడిఆర్ నగర్ లో నేను రేవంత్ రెడ్డి ఆర్టిస్ట్ సూరి రూమ్, లో కలసి చిత్రలేఖనం కోసం కలిసి ఉన్నాం. రేవంత్ రెడ్డి అప్పటినుంచి రాజకీయాల్లో ఆసక్తి చూపేవాడు మంచి వాగ్దాటి ప్రదర్శించేవారు. రూమ్ కు వచ్చిన వారిని మంచిగా పలకరించేవారు. ఇప్పుడు మా రూమ్ మెంట్ ముఖ్యమంత్రి కావడం మాకు గర్వంగా ఉందని ఆయన అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**- ఉమ్మడి నల్లగొండ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్**



వలిగొండ, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ నాయకుడిని అని చెప్పుకున్నా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల నుండి నేటి వరకు ఉద్యమ కాలంలో ఆనాటి సమైక్య పాలకులు పెట్టిన కేసులను ఎత్తివేయకపోవడం దుర్మార్గమని అన్నారు. కానీ పెద్ద మనసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమ కాలంలో పెట్టిన కేసులను అన్నింటిని ఎత్తివేయాలని ఆదేశాలు జారీ చేయడం ముఖ్యమంత్రి కున్న ఆలోచన గొప్పదని ఆయన కొనియాడారు.

## ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా దొంతగొని శివకృష్ణ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 08 (తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ నగరానికి చెందిన దోతగొని శివ కృష్ణ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించిన్నట్లు శుక్రవారం తెలిపారు. ఢిల్లీలో జరిగిన 69వ జాతీయ మహాసభలలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య రంగ సమస్యలపై నిరంతరం పోరాటంచేస్తూ విద్యార్థుల,విద్య అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందే విధంగా ఏబివిపి తరుపున పోరాటం చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ప్రకటించినందుకు రాష్ట్ర కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 08 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి మంచాల్ మండలం, జాపాల గ్రామం నుండీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నా విజయం కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని కార్యకర్తను గుర్తుంచుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మంచాల్ మండలం మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు సొప్పరి దశరథ ముదిరాజ్, ఓరుగంటి మహేష్ గౌడ్, లింగం గౌడ్, కుర్మ బిక్షపతి, నోముల కృష్ణ, మాదం శంకర్, నోముల రమేష్, మంతనీ పరమేష్, చేతళ్ళ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యను సన్మానించిన పిక్క శ్రీనివాస్



ఆలేరు, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ను శుక్రవారం ఆయన నివాసంలో మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పిక్క శ్రీనివాస్ ఎమ్మెల్యే ఐలయ్యను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే చేపట్టాలి

**- మురికి నీరు నిలువ కావడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది**

**- చిన్న,పెద్ద తేడా లేకుండా రోగాల పాలవుతున్న కాలనీ వాసులు**

**- హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల ఆవేదన**



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ లోని 10, 26 వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తుందని, వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని శుక్రవారం రోజు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డినీ కోరారు. వార్డు రోజు వారి పర్యటనలో భాగంగా టిటిడి కళ్యాణ మండపం మెయిన్ రోడ్ బలరాం రెడ్డి ఇంటి ముందు రోడ్డు నుండి డ్రైనేజీ లీకు అయ్యి గత పది రోజులుగా మురుగునీరు ప్రవహిస్తుండడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వార్డు పర్యటనలో భాగంగా మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వివరించారు. టిటిడి కళ్యాణ మండపం మెయిన్ రోడ్ బలరాం రెడ్డి ఇంటి నుంచి కొత్త పైప్ లైన్ ను వెంటనే వేయాలని కాలనీ వాసులు కోరారు. కమిషనర్ వెంటనే స్పందించి కొత్త పైప్ లైన్ ను వెంటనే వేస్తామని అది ఈరోజు కానీ రేపు పనులను ప్రారంభిస్తామని కమీషనర్ హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్ హరినాథ్ ని పిలిపించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈరోజు చేపట్టిన వార్డు పర్యటనలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, వార్డు ప్రజలు, బలరాం రెడ్డి, శేఖర్, ఎండీ అమనత్, రత్న రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది నర్సింగ్, శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడు మృతికి సంతాపం

**- గ్రామ పంచాయితీ నిధుల నుంచి కుటుంబానికి రూ.10000/- రూపాయల ఆర్థిక సాయం అందజేత**



రామన్నపేట, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): మండలం బోగారం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సీనియర్ కార్మికుడు (వాటర్ మెన్) తెలుసూరి శంకరయ్య అనారోగ్య కారణాలతో మృతిచెందగా ఆయన మృతికి చింతిస్తూ గ్రామ పంచాయితీ నిధుల నుండి ఆయన కుటుంబ సభ్యులకు రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్ ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లవేళలా మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప సర్పంచ్ జేల్లా శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, వార్డు మెంబర్లు గోగు వెంకటరమణ, గుంజె గణేష్, రాపోలు లక్ష్మీనారాయణ, గుర్రం నీరజ వెంకటరమణ, కారోబార్ గోగు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ విశ్వవిద్యాలయాల క్రాస్ కంట్రీ రేస్ 10కే రన్ పోటీలు

**- రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక**

**- ఎంపికైన ఎన్.లింగస్వామి**




నల్లగొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో జరిగిన అంతర కళాశాలల క్రాస్ కంట్రీ రేస్ (10కె) లో బాలుర విభాగంలో రామన్నపేట ప్రభుత్వ కళాశాల బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న ఎన్.లింగస్వామి 3వ స్థానం పొంది అంతర్ కళాశాలల క్రాస్ కంట్రీ రేస్ బాలుర విభాగంలో పాల్గొనడానికి అర్హత సాధించాడు. దీనితో ఈ విద్యార్థికి మహారాష్ట్రలో జరిగే విశ్వవిద్యాలయాల స్థాయి లో జరిగే క్రాస్ కంట్రీ రేస్ కు మహాత్మా గాంధీ యూనివర్సిటీ(నల్గొండ) తరపున పాల్గొనే అవకాశము లభించింది. ఈ సందర్భం గా ఎంపికైన విద్యార్థినిని మరియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాహతఖానమ్, ప్రత్యేకంగా అభినందించి మరిన్ని విజయాలు సాధించాలన్నారు. అదేవిధంగా ఎఓ మంజ్రి, మరియు అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదర్శ రైతు వ్యవస్థను పునరుద్ధరించాలి

**- ఆదర్శ రైతు వ్యవస్థ ద్వారా రైతులకు మేలు**

**- ఆదర్శ రైతు సంఘం మండల అధ్యక్షులు బూరుగు వెంకటేశం**



రామన్నపేట, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): రెండు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఆదర్శ రైతు వ్యవస్థ ద్వారా వ్యవసాయ శాఖ అధికారులకు, రైతులకు ఎంతో మేలు జరిగిందని, ఆదర్శ రైతు వ్యవస్థను పునరుద్ధరించాలని ఆదర్శ రైతు సంఘం మండల అధ్యక్షులు బూరుగు వెంకటేశం ప్రభుత్వాన్ని కోరారు.

శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఉన్న రైతులకు సలహాలు, సూచనలు అందించడానికి ఆదర్శ రైతు వ్యవస్థను రూపొందించాలని, ప్రతి వందమంది రైతులకు ఒక ఆదర్శ రైతును నియమించాలని ఆయన తెలిపారు. ఆదర్శ రైతులు అధికారులకు రైతులకు అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తూ వచ్చారని, ఆదర్శ రైతు పరిధిలోనీ రైతులు తమ భూములలో వేసిన పంటల వివరాలను రికార్డ్ చేసుకోవడం, భూసార పరీక్షలు చేయించడం, ప్రభుత్వ అందించే విత్తనాలను ఎరువులను రైతులకు అందేలా చూసేవారని, అలాంటి వ్యవస్థను బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల క్రితం రద్దుచేసి దాని స్థానంలో రైతుబంధు సమన్వయ సమితి వ్యవస్థను తీసుకువచ్చిందని అన్నారు. ఆ వ్యవస్థ పేరుకు మాత్రమే ఉందని, పదవులు అనుభవించారే తప్ప రైతులకు ఎలాంటి మేలు జరగలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినందున రైతులకు మేలు జరగడం కోసం ఆదర్శ రైతు వ్యవస్థను పునరుద్ధరించాలని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ఆయన వెంట ఆదర్శ రైతులు నోముల దశరథ, బుడ్డ రాములు, ఆముద లక్ష్మణ్, నక్క రాంనర్సయ్య తదితరులున్నారు.

## భారతదేశ వ్యాప్తంగా న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

**- న్యాయవాది పాటీల్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**- మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షుడు డిమాండ్**



రామన్నపేట, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): న్యాయవాదులకు రక్షణ కరువై గుల్బర్గాలో పాటిల్ లాంటి న్యాయవాదులు హత్యలకు గురవుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, వెంటనే న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేసి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు)జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుల్బర్గాలో కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదిని దారుణంగా హత్య చేయడం జరిగిందని, ఇలాంటి హత్యలు దేశవ్యాప్తంగా పరిపాటైనయని వారు అన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్య తీసుకుని న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని, గుల్బర్గాలో న్యాయవాది పాటిల్ ను హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. న్యాయవాద రక్షణ చట్టానికై న్యాయవాదులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన న్యాయవాదులకు పిలుపునిచ్చారు.

## ప్రతిష్టాత్మకమైన అవార్డులు పొందిన వారికి సన్మానం

కంటేశ్వర్: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవము సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వముచే ఏదేనీ రంగములో ప్రతిష్టాత్మకమైన అవార్డులు పొందిన వికలాంగ విద్యార్థులు, వికలాంగ ఉద్యోగులు, వికలాంగుల కోసం పాటు పడిన స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్ లు, వికలాంగుల కోసం పాతుపడుసున్న ఏదేనీ సంస్థలు, వికలాంగుల కోసం సాంకేతికంగా పాటుపడిన వారిని రాష్ట్ర స్థాయిలో సన్మాన్పించుటకు సంకల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ, నిజామాబాద్ రసుల్ బి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కావున తెలిపిన రంగాలలో అవార్డులు పొందగోరువారు పూర్తి వివరాలతో https://wdsc.telangana.gov.in/ ధ్రువపత్రాలతో పాటు ప్రశంశా పత్రాలను జతపరచి జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ, నిజామాబాద్ కి తేది: 10-12-2023 లోగా సమర్పించాలన్నారు. ఇతర వివరాలకై https://wdsc.telangana.gov.in/ ఫైల్ నందు నోటిఫికేషన్ ను గమనిచగలరు అని తెలియజేశారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మల్హర్ రావు: మండల కేంద్రమైన తాడిచెర్లలోని కెడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక,అక్షరాస్యతపై బ్యాంకు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మేనేజర్ వెంకట్రాజం మాట్లాడారు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం డిసెంబర్ లో ప్రారంభమై భూపాలపల్లి, కాటారం,మల్హర్ మండలాల్లో బ్యాంకు అవగాహన సదస్సులు చేపట్టి ప్రజల్లో అవగాహనను పెంపొందించడం జరుగుతుందన్నారు.డిజిటల్ బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు చిన్న చిన్న పొదుపుతో ఎలా కుటుంబాన్ని మెరుగుపరచుకోవచ్చనేదానిపై వివరించారు.పిఎంఎస్బివై, పీఎంజేజేబివై,ఏపివై,ఎస్ఎస్ వై అనే విషయాల పట్ల పూర్తి అవగాహన కలిగించారు ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో పనిచేస్తున్న జిల్లా కోఆర్డినేటర్ సురేష్ కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏ విధంగా సహాయం అందించాలని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి,పంచాయతీ కార్యదర్శి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ మినా,విఓఎలు పాల్గొన్నారు.

## ధ్వంసం అయిన అంతర్గత రోడ్లు..



**- పొంచి ఉన్న ప్రమాదం..**

అశ్వారావుపేట: ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ తో చేతికందిన పంటలు తో పాటు ఇటీవల నిర్మించిన అంతర్గత రహదారులు సైతం ధ్వంసం అయ్యాయి.దీంతో ఆయా మార్గాల్లో ప్రయాణం చేసే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది.అయినా సంబంధిత శాఖల అధికారులు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టలేదు. మండలంలోని నారంవారిగూడెం నుండి మొద్దులు గూడెం మధ్య ఉన్న కల్వర్టు పూర్తిగా ధ్వంసం అయింది.ఈ వరద తాకిడికి పెద్ద వృక్షం సైతం వేర్లు తో సహా విరిగిపోయింది. నారంవారిగూడెం నుండి గుర్రాలు చెరువు దారిలో రెండు కల్వర్టు లు సమీపంలో రహదారి పూర్తిగా శిథిలం అయింది. ఈ రెండు మార్గాలు లో ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని, తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణ ప్రొటెం స్పీకర్గా అక్బరుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్గా ఆరు సార్లు శాసనసభకు ఎంపికైన ఎంఐఎం నేత అక్బరుద్దీన్ను నియమించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో శనివారం ఆయన ప్రమాణస్వీకారం చేయించనున్నారు. రేపటి (శనివారం) నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నాలుగో రోజులపాటు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. కొత్త స్పీకర్ను ఎన్నుకునే వరకు అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్గా వ్యవహరించనున్నారు.

సీనియారిటీ ప్రకారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రొటెం స్పీకర్గా వ్యవహరించాల్సి ఉంది. ఆయన 8 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. కానీ ఇవాళ ఆయన కాలు జారిపడటంతో గాయాలయ్యాయి. దాంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆయనకు 8 వారాల పాటు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఇక తర్వాత వరుసలో బీఆర్ఎస్ నుంచి పోచారం శ్రీనివాస్రెడ్డి, దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉండగా, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. కాంగ్రెస్ నేతలు ఇద్దరూ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దాంతో రేవంత్ సర్కారు అక్బరుద్దీన్ ఒవైసీ వైపు మొగ్గుచూపింది. ప్రభుత్వ వినతిని అక్బరుద్దీన్ స్వీకరించారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

- కుటుంబ సమేతంగా వ్రతాల ఆచరించిన భక్తులు





రామన్నపేట, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం, మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలో గల శంభులింగేశ్వర స్వామి దేవాలయం లో సమూహిక శ్రీ రామసమేత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. కార్తీక మాసం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయాల కమిటీలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ పూజార్లు పందిళ్ళ విద్యాసాగర్ శర్మ, గోపీచార్యుల అధ్వర్యంలో గణపతి నవగ్రహ అష్టాధిక్పలక పూజల అనంతరం సత్యనారాయణ స్వామి ప్రతిమకు అమృతాభిషేకములు నిర్వహించారు. అంతరం స్వామివారి ఐదు రకాల కథలను భక్తులకు వినిపించి నైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వెల్లంకి లో పార్వతి దేవికి అభిషేకలు నిర్వహించి, పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు లవణం ఉపేందర్, వనం సత్తయ్య, కార్యక్రమానికి కనతాల శశిధర్ రెడ్డి, కొంపల్లి విజయానందం, తాగూర్ బలరాం సింగ్, తాటిపాముల స్వామి, మాదూరి నరసింహారావు, వనం ఉపేందర్, మిరియాల సత్తయ్య, తాటి వీరస్వామి, తాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూసారం.. నిర్ధారణలో నిస్సారం



నరసరావుపేట : వరుసగా పంటలు సాగు చేసే క్రమంలో రసాయన ఎరువులు వాడకం వల్ల నేలలో కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. భూమిలో మూలకాలు ఎంత మేరకు ప్రభావితం అవుతున్నాయి. ఏ పోషకాలు క్షీణించి ఏమి లోపించాయనే అంశాలు భూసార పరీక్షల ద్వారా తెలుస్తాయి. దీని ఆధారంగానే ఏ పంటలు వేసుకోవాలో కూడా నిర్ణయించుకోవచ్చు. ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ పరిమాణాల్లో మార్పులను గ్రహించవచ్చు. ఇంతటి కీలకమైన పరీక్షలు మూడేళ్లుగా చేయకపోవడంతో భూమిలో పోషకాలకు సంబంధించి రైతులకు సమాచారం తెలియడం లేదు. సూక్ష్మపోషకాల లోపంతో పంట దిగుబడులపై ప్రభావం పడుతోంది. పంటలు వేయడానికి ముందుగా భూసారం పరిస్థితిని తెలుసుకోవడం అత్యంత అవసరం.

భూమి ఆరోగ్యాన్ని సూచించే పరీక్షలు క్రమంగా చేయించుకోవాలి. వేసవి కాలంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టి.. ఖరీఫ్ సీజన్ మొదలయ్యే సమయానికి రైతులకు ఫలితాలు అందించాలి. గత మూడేళ్లుగా భూసార పరీక్షలపై వ్యవసాయ శాఖ శీతకన్ను వేసింది. ప్రస్తుతం రబీ పంటలు కూడా చేతికందే సమయం ఆసన్నమైంది. రెండు నెలలపాటు వేసవిలో పొలాలు ఖాళీగా ఉంటాయి. దీంతో భూసార పరీక్షలు చేయించడానికి అనువైన సమయమిది. భూసార ప్రయోగశాలల్లో యంత్రాలు, పనిముట్లు ఉపయోగంలో ఉంచటం.. మట్టి నమూనాలు సేకరణ, తరలింపు, పరీక్షిం చడం.. ఫలితాలను రైతులకు చేర్చటానికి అవసరమైన ముందస్తు కార్యా చరణ సిద్ధం కాలేదు. నేలలోని మూలకాల తీరుతెన్నులను, భూమి ఆరోగ్యాన్ని నిర్ధారించుకుని.. అవసరమైన పోషకాలను అందజేయడానికి భూసార పరీక్షలు అవసరం. ప్రతి మూడేళ్లకొకసారి ఈ పరీక్షలు తప్పనిస రిగా చేయించాలి. వరుసగా పంటలు సాగు చేస్తున్నందున మూలకాల స్థితిలో మార్పులు చోటుచేసుకుంటాయి. 2020 నుంచి భూసార పరీక్షలు మరుగున పడ్డాయి.

# దివ్యాంగుల సాధికారతా అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 08(తీన్మార్ న్యూస్): దివ్యాంగుల సాధికారతా అవార్డులకు ఈనెల 10 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు, దివ్యాంగ సంక్షేమ అధికారి జి. అన్నపూర్ణ నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డ్ 2023 కొరకు ఆసక్తి గల దివ్యాంగుల నుండి, దివ్యాంగుల కొరకు పనిచేస్తున్న వివిధ సంస్థల నుండి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉత్తమ ఉద్యోగి, ఉత్తమ స్వీయ ఉద్యోగి, ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త, ఉత్తమ క్రీడా వ్యక్తి, ఉత్తమ సంస్థ, బెస్ట్ ఎంప్లాయర్, దివ్యాంగుల కోసం అందుబాటులో ఉండే విభాగం, సాంస్కృతిక కార్యక్రమాలలో వైకల్యాలున్న వ్యక్తులకు అవార్డులు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 10 తేదీలోగా అన్ని వివరాలతో ఆన్లైన్ వెబ్సైట్ www.wdsc.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## హాలిడే రోజు పనిచెప్తే ? లక్ష జరిమానా..

# భారతీయ కంపెనీ కొత్త పాలసీ!

దిల్లీ: ఆఫీస్‌లో పని పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోగానే.. కొలీగ్ లేదా బాస్ నుంచి ముఖ్యమైన పని ఉందంటూ మెసేజ్ లేదా ఫోన్లు రావడం సర్వసాధారణం. కొన్నిసార్లు సెలవులో ఉన్నా కూడా పని గురించి సందేహాలున్నాయని సహోద్యోగులు ఫోన్ చేస్తుంటారు. కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ప్లాన్ చేసుకున్న హాలిడే కాస్తా.. వర్క్‌ఫ్రమ్ హోమ్‌గా మారిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో కోపం రావడం సహజం. ఇది ఉద్యోగి రోజువారీ విధులపై ప్రభావం చూపిస్తుందట. అందుకే సెలవులో ఉన్న ఉద్యోగిని ఆఫీస్‌లో ఉన్నవారు పని పేరుతో ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు కార్పొరేట్ కంపెనీలు సరికొత్త విధివిధానాలను రూపొందిస్తున్నాయి. తాజాగా డ్రీమ్ 11 కంపెనీ 'డ్రీమ్11 అన్‌ప్లగ్' పేరుతో కొత్త పాలసీని అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా సెలవులో ఉన్న ఉద్యోగులకు ఆఫీస్‌కు సంబంధించిన ఎలాంటి పని కేటాయించకూడదు. ఒకవేళ పనికి సంబంధించి ఫోన్, మెసేజ్, ఈ-మెయిల్ చేసినా.. బాస్‌తోపాటు, ఫోన్ చేసిన ఉద్యోగికి కంపెనీ జరిమానా విధిస్తుంది. "మనకు ఎంతో ఇష్టమైన వారితో విహారయాత్రకు వెళ్లేందుకు, వారితో కొంత సమయం గడిపేందుకు లేదా పని ఒత్తిడి నుంచి విశ్రాంతి కోసం సెలవులు తీసుకుంటాం. ఇలాంటివి ఉద్యోగి జీవనప్రమాణాలు మెరుగుపరచడమే కాకుండా, ఉత్పాదకను పెంపొందించేందుకు దోహదపడతాయి. అందుకే సెలవు రోజుల్లో ఆఫీస్ నుంచి ఉద్యోగికి ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని ఈ పాలసీని అమలు చేస్తున్నాం. అంతేకాకుండా కంపెనీ ఏ ఒక్క ఉద్యోగిపైనే ఆధారపడి




పనిచేయడంలేదని చెప్పడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశం " అని డ్రీమ్11 తెలిపింది. ఈ పాలసీ ప్రకారం సెలవులో ఉన్న ఉద్యోగికి ఆఫీస్ పని కోసం ఫోన్ చేసిన వారికి లక్ష రూపాయలు జరిమానా విధించనుంది. ఇది కంపెనీలో ప్రతి ఒక్క ఉద్యోగికి వర్తిస్తుందని డ్రీమ్11 వెల్లడించింది. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ వేసే వారికి డ్రీమ్11 సుపరిచితమే. క్రికెట్ సహా హాకీ, ఫుట్‌బాల్, కబడ్డీ, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ వంటి క్రీడలపై బెట్టింగ్ వేసేందుకు ఈ వేదిక వీలు కల్పిస్తోంది. 2008లో ఈ కంపెనీ ప్రారంభమైంది. ఇటీవలి కాలంలో ట్విటర్, మెటా వంటి కంపెనీల్లో ఉద్యోగాలు కోల్పోయిన వారు తమ సంస్థలో పనిచేసేందుకు రావాలని డ్రీమ్11 సహ వ్యవస్థాపకుడు హరీశ్ జైన్ ఆహ్వానించిన సంగతి తెలిసిందే. తాజాగా కొత్త పాలసీ అమలుతో మరోసారి డ్రీమ్11 వార్తల్లో నిలిచింది.

# దమ్మాయిగూడలో దారుణ హత్య

- నిద్రలేవలేదని ఇద్దరి మధ్య వాగ్వాదం
- క్షణికావేశంలో నిండుప్రాణం బలి



జవహర్ నగర్, డిసెంబర్ 08(తీన్మార్ ప్రతినిధి): దమ్మాయిగూడలో దారుణం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఘర్షణ పడి ఒకరు హత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ ప్రాంతంలో ఉత్తరప్రదేశ్ కి చెందిన ముగ్గురు వ్యక్తులు రవి, బాబు, జితేందర్ స్థానికంగా పాల్సేలింగ్ కూలీ పనులు చేసుకుంటూ ఒకే గదిలో నివసిస్తున్నారు. గురువారం పనులు ముగించుకొని ముగ్గురు స్నేహితులు ఇంటికి వచ్చారు. అప్పటికే ఫుల్గా మద్యం సేవించి రాత్రి పడుకున్నారు. శుక్రవారం ఉదయం పనికి వెళ్లామని బాబు మరో స్నేహితుడైన రవిని నిద్రలేపుతుండగా అతడు నిరాకరించాడు. జితేందర్ (38) వీరిద్దరికి సూపర్వైజర్, పని నిమిత్తం బటయకు వెళ్ళాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఘర్షణ తీవ్రస్థాయిలో చోటుచేసుకోగా సహనం కోల్పోయిన బాబు రవిని కూరగాయాలు కోసే కత్తితో కడుపులో పొడిచాడు. తీవ్ర రక్తస్రావమై రవి అక్కడిక్కడే మరణించాడు. మృతుడు రవి(15), బాబు(15) ఇద్దరు మైనర్లు. స్థానికులు విషయాన్ని పోలీసులకు తెలుపగా వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి: సీజేఐ



మంగళగిరి: కేసుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని కాజ వద్ద నిర్మించిన ఏపీ జ్యుడీషియల్ అకాడమీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. హైకోర్టు రికార్డుల డిజిటలైజేషన్ ప్రాజెక్టుతో పాటు ఆన్‌లైన్ సర్టిఫైడ్ కాపీల జారీకి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌ను కూడా సీజేఐ ప్రారంభిం చారు. అనంతరం నాగార్జున యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ హైకోర్టు మొదటి వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులను ఉద్దేశించి సీజేఐ మాట్లాడారు. "న్యాయవ్యవస్థను పరిరక్షించేందుకు అందరి సహకారం అవసరం. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి. కేసుల సత్వర పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగపడుతుంది. న్యాయవ్యవస్థ వేగంగా సేవలందించాలంటే మౌలిక వసతులు మెరుగుపరచాలి. నూతన సాంకేతికతకు అనుగుణంగా మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. న్యాయవాదులు తెల్లచొక్కాలపై నల్ల కోటు ధరిస్తారు. తెలుపు, నలుపులను ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణలకు గుర్తులుగా పరిగణిస్తారు. న్యాయమూర్తులకు సొంత సామర్థ్యాలపై విశ్వాసం ఉండాలి. నిత్య విద్యార్థులుగా ఉంటూ వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి. న్యాయవ్యవస్థలో కేసుల సంఖ్య కంటే నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకోవడం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చు" అని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రతో పాటు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

## నిరంతర సరఫరాతో

# పరుగులు పెడుతున్న సాగు రంగం



నిజామాబాద్, : జనవరి ఒకటో తారీఖు వచ్చిందంటే చిన్నా పెద్దా అంతా ఎగిరి గంతులేస్తుంటారు. కొత్త సంవత్సరం ఆరంభ వేళ సంబురాల్లో మునిగి పోతుంటారు. అయితే, జనవరి 1.. నూతన సంవత్సరం ఆరంభం రోజంటే తెలంగాణ రైతన్నలకు మాత్రం ప్రత్యేకం.. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ప్రారంభమైన రోజు. సాగు కష్టాలకు చరమగీతం పాడిన రోజు. సరిగ్గా ఐదేండ్ల క్రితం.. 2018 జనవరి 1వ తేదీ నుంచే రాష్ట్రంలో సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైంది. చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ రైతులకు నిరంతర వెలుగులను అందించింది. సీఎం కేసీఆర్ దార్శనికతతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత విద్యుత్ అమలైన రోజది. నిరంతరంగా సాగుతున్న ఈ అద్భుత పథకం నేటితో ఐదేండ్లు పూర్తి చేసుకుని ఆరో ఏటా అడుగిడుతున్నది. సీఎం కేసీఆర్ చేసిన మేలుతో రాత్రీపగలూ వ్యవసాయానికి కరెంట్ అందుతున్నది. బోర్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతుండడంతో పొలాలన్నీ పచ్చబడ్డాయి. బీడు భూములూ సాగులోకి వచ్చాయి. యాసంగిలోనూ ఢోకా లేకుండా రైతన్నలు పంటలు వేస్తున్నారు. ఏడాదిలో రెండు కాలాలపాటు చేతి నిండా పని, పొలాల నిండా పంటలతో కర్షకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు తెలంగాణ ప్రాంతం విద్యుత్ సంక్షోభంతో కొట్టుమిట్టాడింది. సాగుకు 6 గంటల కరెంట్ అది కూడా 2, 3 లేదా 4 విడుతలుగా వచ్చేది. ఆ కరెంట్‌తో పంటలు సరిగా పండక, పారిన మడులే మళ్లీ పారి రైతులు అరిగోస పడేవారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత వచ్చే త్రీఫేజ్ కరెంట్ కోసం పొలాల వద్ద పడిగాపులు కాసేవారు. ఒక్కసారిగా మోటర్లు స్టార్టవ్వడంతో ఎగిరిపోయిన ఫ్యూజులను మార్చే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన రైతులెందరో. ఇలా సమైక్య పాలనలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉండేది. పేరుకు తొమ్మిది గంటల విద్యుత్తు సరఫరా అయినప్పటికీ, ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో ఎవరికీ తెలియని పరిస్థితి. పంటలను కాపాడుకునేందుకు రైతులు పొలాల వద్దనే నిరీక్షించాల్సి వచ్చేది. అధిక ఒత్తిడితో పటాకుల్లా పేలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లతో ఆర్థికంగా రైతన్నలు అవస్థలు పడ్డారు. బోరుబావుల్లో సమృద్ధిగా నీరున్నా పంటలకు అందక రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కోకొల్లలు. అయితే, కరెంట్ కష్టాలు తొలగించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఐదేండ్లుగా 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా సవ్యంగా అందుతోంది. గతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై అదనపు భారం పడి మోటర్లు కాలిపోయేవి. మోటరు కాలిపోతే వాటికి మరమ్మతులు చేయించాలంటే సగటున ఒక్కో రైతుకు రూ.2 వేల వరకు భారం అయ్యేది. చేసేది లేక అప్పు తీసుకువచ్చి రిపేర్లు బాగు చేయించేది. ఇప్పుడలాంటి ఘటనలే లేకుండా పోయాయి. నిజామాబాద్ జిల్లాలో మొత్తం 7.73 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉంటే.. అందులో 1,75,765 వ్యవసాయ కనెక్షన్లున్నాయి. కామారెడ్డి జిల్లాలో మొత్తం 3,74,046 విద్యుత్ కనెక్షన్లు ఉండగా, అందులో 95,901 వ్యవసాయ కనెక్షన్లున్నాయి. ఉమ్మడి జిల్లాలో 2,71,666 వ్యవసాయ కనెక్షన్లకు ఉచిత కరెంట్ అందుతోంది. గతంలో పల్లెల్లో పండుగలు, ఏవైనా శుభకార్యాలు జరిగినప్పుడు పగటి పూటా అరగంట కరెంట్ కోసం ఆపసోపాలు పడిన నేపథ్యం ఇప్పటికీ విద్యుత్ ఉద్యోగులు, ప్రజల మనసుల్లో స్పష్టంగా ఉంది. గృహ, వాణిజ్య వినియోగదారులకు పట్టణ, నగర ప్రాంతాల్లో 4-8 గంటలు, గ్రామాల్లోనైతే 12 గంటల వరకు ఏకబిగిన కరెంట్ కోతలుండేవి. పవర్ హాలీడేలు కొనసాగిన దుర్భర పరిస్థితుల నుంచి దేశం మొత్తమ్మీద తొలిసారిగా రైతులకు 24 గంటల ఉచితం విద్యుత్ అందించే స్థాయికి ఎదగడం సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లింది. పవర్ జనరేషన్, అందుకు తగిన విధంగా సరఫరా, డిస్కమ్‌ల ద్వారా పంపిణీ.. ఇవన్నీ రెండింతలకు పైగా అభివృద్ధి చేసుకోవడం వల్లనే ఉచిత విద్యుత్ ఆటంకాల్లేకుండా సాగుతోంది. కారు చీకట్లు వీడిపోయాయి.. కరెంట్ కష్టాలు తొలగిపోయాయి. నిరంతర విద్యుత్ సరఫరాతో సాగు సంబురంగా మారింది. బీడు భూములకు కొత్త కళ వచ్చింది. ఏటేటా అంచనాలకు మించి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర సర్కారు ప్రోత్సాహంతో దండిగా దిగుబడులు వస్తున్నాయి. కేసీఆర్ సంక్షేమ పాలనకు ఇదో గీటురాయి.

# చెరకు రైతుకు చేదు - గిట్టుబాటు కాని పంట



ఎచ్చెర్ల :చెరకు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి' అన్న చందంగా తయారైంది. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, వన్యప్రాణుల ఇబ్బందులను ఎదుర్కొని ఆరుగాలం శ్రమించి సాగు చేస్తున్నా.. సరైన గిట్టుబాటు ధర రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు కూడా కల్పించకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో రైతులు ఒకప్పుడు వరికి ప్రత్యామ్నాయంగా చెరకును సాగు చేస్తూ.. సాఫీగా జీవనం సాగించేవారు. ప్రస్తుత పరిస్థితి ఇందుకు విరుద్ధంగా మారింది. ఓవైపు ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతున్నాయి. మరోవైపు చీడపీడలు, తెగుళ్ల బెడద ఎక్కువై దిగుబడి తగ్గుతోంది. ఇంతకష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం నుంచి మద్దతు ధర గిట్టుబాటు కాకపోవడంతో దిగులు చెందుతున్నారు. రువులు, పురుగుల మందులపై రాయితీలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఎలాంటి రాయితీలు లేకపోవడంతో సాగు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.జిల్లాలో ఎచ్చెర్ల, లావేరు, పొందూరు, పోలాకి, నరనసన్నపేట తదితర మండలాల్లో చెరకు సాగుచేస్తున్నారు. గతంలో ఈ ప్రాంత రైతులు చెరుకును విస్తారంగా పండించేవారు. అయితే, ఆమదాలవ లస చక్కెర కర్మాగారం మూతపడడంతో విస్తీర్ణం క్రమేణా తగ్గుతూ వస్తోంది. వీరంతా ఇప్పుడు విజయనగరం జిల్లాలోని సంకిలి సుగర్ ప్యాక్టరీకి చెరకును పంపిస్తున్నారు. చెరుకు కటింగ్ ఆర్డర్ వరకు రైతులకు ఇబ్బంది లేకపోయినా, ధర గిట్టుబాటు కావడంలేదని ఆందోళన చెందుతున్నారు. చెరకు క్వింటాకు రూ.283, టన్నుకు రూ.2,850 చెల్లిస్తున్నారు. ఇది ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గతేడాది కంటే కేవలం 8 రూపాయలు మాత్రమే క్వింటాకు పెంచారు. ఇదీ ఒక పెంపేనా అని రైతులు పెదవివిరుస్తున్నారు. ఎకరాకు 50 టన్నుల వరకు దిగుబడి వస్తే తప్ప పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు.జిల్లాలో ఎచ్చెర్ల, లావేరు, పొందూరు, పోలాకి, నరనసన్నపేట తదితర మండలాల్లో చెరకు సాగుచేస్తున్నారు. గతంలో ఈ ప్రాంత రైతులు చెరుకును విస్తారంగా పండించేవారు. అయితే, ఆమదాలవ లస చక్కెర కర్మాగారం మూతపడడంతో విస్తీర్ణం క్రమేణా తగ్గుతూ వస్తోంది. వీరంతా ఇప్పుడు విజయనగరం జిల్లాలోని సంకిలి సుగర్ ప్యాక్టరీకి చెరకును పంపిస్తున్నారు. చెరుకు కటింగ్ ఆర్డర్ వరకు రైతులకు ఇబ్బంది ప్రస్తుతం 30 టన్నులకు మించి దిగుబడి రావడంలేదని వాపోతున్నారు. ఎకరా చెరకు సాగుకు రూ.15వేలకు పైబడి, కటింగ్, ట్రాన్స్‌పోర్ట్‌కు టన్నుకు మరో రూ.2,500 ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టన్నుకు రూ.2,850 ధర చెల్లిస్తే పంటను సాగుచేసేదెలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మద్దతు ధరను పెంచాలని కోరుతున్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు దాదాపు రాయితీలన్నీ నిలిపివేశారు. గతంలో పంట పొలంలో బావి తవ్వడానికి, ఆయిల్ ఇంజన్లు, పవర్ టిల్లర్లు, ఎరువులు, పురుగుల మందులపై రాయితీలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఎలాంటి రాయితీలు లేకపోవడంతో సాగు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో చెరుకును సాగుచేసేవారు కనుమరుగయ్యే ప్రమాదముందని చెబుతున్నారు. చెరుకుకు సరైన గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో చెరుకు సాగు చేయడం మరింత కష్టమైంది. రైతులను ప్రోత్సహించకపోతే భవిష్యత్‌లో చెరువు సాగు క్రమేణా తగ్గే అవకాశం ఉంది.

# కిలో పత్తి కూడా కొనలే!



ఆదిలాబాద్ : జిల్లాలో సీసీఐ వాణిజ్యపరంగా పత్తి కొనుగోళ్లకు సిద్ధం కావడంతో ధర పెరుగుతుందని రైతులు భావించారు. కానీ సీసీఐ తీరు ఇందుకు భిన్నంగా ఉంది. ఇప్పటి వరకు కిలో పత్తి కూడా కొనుగోలు చేయకపోగా వ్యాపారుల కన్నా తక్కువ ధరను ప్రకటిస్తున్నారు. సీసీఐకి పత్తిని విక్రయించాలనుకునే రైతులు కూడా ధర తక్కువగా ఉండటంతో.. వ్యాపారులకే అమ్ముకొంటున్నారు. వాణిజ్య పరంగా పత్తిని కొనుగోలు చేయాలనుకునే సీసీఐ అంతర్జాతీయ మార్కెట్‌లో ఉండే ధరలతో పాటు ఇటు రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో స్థానిక వ్యాపారుల కంటే క్వింటాలుకు రూ.200-500 ఎక్కువగా ఉంటే.. విక్రయించే అవకాశం ఉండేది. మార్కెట్లో ప్రైవేట్ వ్యాపారుల ధర క్వింటాలుకు రూ.7,700 ఉంటే సీసీఐ ధర రూ.7,500 ఉంది. జిల్లాలో ఈ మధ్య వాతావరణంలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో పత్తిలో తేమ తగ్గడంతో ధర పెరుగుతుందని భావించారు. కానీ నెల రోజుల నుంచి ధర పడిపోతుండటం రైతులను కలవరపరుస్తోంది. సీసీఐ మార్కెట్లోకి రావడంతో ధరలో మార్పు వస్తుందని ఆశించినా, వ్యాపారుల కంటే తక్కువ ధరను ప్రకటిస్తుండటంతో.. రైతులు మండిపడుతున్నారు. జిల్లా మొత్తంలో ఇప్పటి వరకు అయిదు లక్షల క్వింటాళ్ల పత్తి అమ్మకం కాగా.. ఇందులో అత్యధికంగా ఆదిలాబాద్ మార్కెట్‌లో 1.90 లక్షల క్వింటాళ్ల విక్రయమైంది. జిల్లా మొత్తంలో ఆదిలాబాద్‌లోనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీసీఐ ఇప్పటి వరకు రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేయలేదు. పత్తి తక్కువగా ఉండటం, గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఇళ్లల్లో నిల్వ చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ధర ఎక్కువగా లేకపోవడంతో సీసీఐ కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేస్తోంది. పత్తిలో తేమ తగ్గుతుండటంతో రైతులకు ధర ఎక్కువగా వస్తుంది. నిబంధనల మేరకు మార్కెట్‌లో నిర్ణయించిన ధర 8 శాతం తేమ ఉంటే ఇస్తారు. అంతకంటే ఎక్కువ ఉంటే తేమ ఒక్కో శాతం చొప్పున కోత విధిస్తారు. క్వింటాలు ధర రూ.7,700 ఉండటంతో 210 మంది రైతులు 3502 క్వింటాళ్ల పత్తిని విక్రయించారు. ఇందులో 90 శాతం మంది 8 శాతం తేమతోనే మార్కెట్‌లో నిర్ణయించిన ధరతో విక్రయించారు.

# కీలక పోస్టులు ఖాళీ.. అభివృద్ధికి ఆటంకం



మంచిర్యాల :మంచిర్యాల పురపాలక సంఘంలో ఖాళీగా ఉన్న పోస్టులతో అభివృద్ధి పనులకు ఆటంకంగా మారింది. దీంతో పురపాలికకు ఆదాయ వనరులు రాకుండా పోతున్నాయి. ఇక్కడి గ్రేడ్-1 మున్సిపాలిటీలో అన్ని విభాగాల్లో కలిపి 180 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా 100 మంది పని చేస్తున్నారు. ఇంకా 80 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొందరు ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి డిప్యూటేషన్‌పై రాగా, ఇక్కడి నుంచి మరికొందరు ఇతర పట్టణాలకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. ప్రధాన విభాగాల్లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో పట్టణ అభివృద్ధి ప్రశ్నార్థంకగా మారింది. పారిశ్రామిక ప్రాంతాలకు మంచిర్యాల ప్రధాన కేంద్రం కావడంతో ఇక్కడ రోజురోజుకు భవన నిర్మాణ రంగం విస్తరిస్తోంది. సిబ్బంది కొరత కారణంగా ఆయా వార్డుల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. అభివృద్ధి పనులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. పురపాలక ఇంజినీరింగ్ విభాగంలో ఒక ఇంజినీరు, ఇద్దరు సహాయం ఇంజినీరు పోస్టులు ఉండాలి. ఆ పోస్టులు ఇక్కడ ఖాళీగా ఉండటంతో ఇతర మున్సిపాలిటీలో పని చేసే ఒక ఇంజినీరు, మరో సహాయ ఇంజినీరు ఇక్కడికి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఇక్కడి పనిచేసే సహాయ ఇంజినీరు మరో పట్టణానికి డిప్యూటేషన్‌పై వెళ్లారు. సిబ్బంది కొరతతో అధికారుల పర్యవేక్షణ తగ్గి అభివృద్ధి పనులకు ఆటంకంగా మారింది. గత మూడేళ్లలో ఇక్కడ వివిధ పథకాల ద్వారా రూ.78.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, ఇప్పటికే రూ.28.53 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా రూ.48.53 కోట్లతో చేయాల్సిన పనులు పెండింగ్‌లో ఉన్నాయి. పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇక్కడ ఇద్దరు పారిశుద్ధ్య విభాగం అధికారులు ఉండాల్సి ఉండగా రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో ఒకరికి ఇన్‌ఛార్జి అధికారిగా నియమించి పరిశుభ్రత పనులపై పర్యవేక్షణ చేయిస్తున్నారు.

ఇక్కడ రోజుకు 45 మెట్రిక్ టన్నుల చెత్త వెలుబుతుంటే, 44 మెట్రిక్ టన్నులు తొలిగిస్తున్నారు. ఆతొలగించిన చెత్తను ఊరు బయట కాలబెట్టడంతో పొగ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం లేదు. మంచిర్యాలలో వివిధ పన్నులు వసూలు చేయడానికి ఇక్కడ బిల్ కలెక్టర్ పోస్టులు అయిదు కేటాయించగా ఒకరు మాత్రమే ఉన్నారు. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

సిబ్బంది కొరత కారణంగా భారీగా ఆస్తి పన్ను బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. పాత పన్ను బకాయిలు కలుపుకొని రూ.17.60 కోట్లు రావాల్సి ఉండగా, ఇప్పటికీ రూ.6.71 కోట్లు వసూలయ్యాయి. ఇంకా రూ.10.88 కోట్లు ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయి.

# వృథా నీరు.. వంద ఎకరాల్లో సాగు

కాగజ్‌నగర్ : రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన సిర్పూరు పేపరు మిల్లు(ఎస్పీఎం) వృథా నీటితో సమీప గ్రామాల ప్రజల సాగు భూములు సస్యశ్యామలం అవుతున్నాయి. ఒకప్పుడు వర్షాధారంపైనే ఆధారపడ్డ రైతులు ఇప్పుడు రెండో పంటకు సన్నద్ధమవుతున్నారు. మిల్లు ప్రారంభించిన మొదట్లో వృథా నీటిని సమీపంలోని పైపుల ద్వారా పెద్దవాగులో కలిపేవారు. దీనివల్ల నీరు కలుషితం అవుతుందని ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో శుద్ధి ప్రక్రియకు శ్రీకారం చుట్టినా.. ఆ నీటిని వాడుకోవడానికి రైతులు కూడా భయపడ్డారు. పునరుద్ధరణ అనంతరం ఎస్పీఎం ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించడంతో పాటు రైతుల పొలాల్లోకి నీటి సరఫరాకు వీలుగా పైపులైన్లు, వాల్వ్‌లు ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం వంద ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. సిర్పూరు కాగితం మిల్లు(ఎస్పీఎం) నిజాం కాలంలో ప్రారంభమైన పరిశ్రమ. ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి కల్పించిన మిల్లు నష్టాలు, సాంకేతిక సమస్యలో 2014 సెప్టెంబరులో మూతబడి.. అనంతరం ప్రభుత్వ రాయితీలతో 2018 ఆగస్టు 2న ప్రారంభమైంది. మిల్లులో ప్రతిరోజు దాదాపు 300 టన్నుల కాగితం ఉత్పత్తి జరుగుతోంది. ఆ ఉత్పత్తికి అవసరమైన నీటిని పెద్దవాగు ఎస్పీఎం పంప్‌హౌజ్ ద్వారా సరఫరా జరుగుతోంది. కాగితం ఉత్పత్తికి వినియోగించిన నీటిని తిరిగి యాజమాన్యం మిల్లులోని ప్రత్యేక ప్లాంటులో శుద్ధి చేసి కాలువ ద్వారా పెద్దవాగులో కలిపేవారు. అనంతరం ఆ శుద్ధినీటిని సాగుకు వినియోగించాలని తలచి.. యాజమాన్యం రైతులతో చర్చలు జరిపింది. కొన్నేళ్ల క్రితమే యాజమాన్యం మిల్లులో నుంచి కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ధార్‌బస్తీ, కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి, జీడిచెను పంట పొలాల్లోకి దాదాపు మూడు కిలోమీటర్లు పొడవు ప్రధాన పైపులైన్, ట్యాంకును ఏర్పాటు చేశారు. ఆ ట్యాంకులో నీరు నిల్వ చేసి పొలాలకు కాలువల



ద్వారా అందిస్తున్నారు. పొలాల మధ్యలో రైతులకు అనుకూలంగా మూడు చోట్ల వాల్వ్‌లు ఏర్పాటు చేశారు. రైతులు అవసరమైనప్పుడు ఆ వాల్వ్ ద్వారా పొలాలకు ఆ నీటిని వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం 35 మంది రైతులు దాదాపు వందకుపైనే ఎకరాల్లో పత్తి, కంది పంట సాగు చేస్తున్నారు. రైతులకు అవసరం లేని సమయంలో ఆ నీటిని కాలువ ద్వారా పెద్దవాగులోకి వదులుతున్నారు. 20 ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నా. పత్తి మొక్క ఏపుగా పెరిగి దిగుబడి కూడా బాగా వచ్చింది. గతంలో ఇక్కడ వర్షాధార పంటలే పండించేవాళ్లం. సాగునీటి సదుపాయం లేక చాలా భూమి బీడుగా ఉండేది. ఎస్పీఎం యాజమాన్యం కృషి వల్లే తమకు సాగునీటి సమస్య తీరింది. కాగితం ఉత్పత్తికి నీటిని వినియోగించి, ఆ నీటిని ప్రత్యేక ప్లాంటులో శుద్ధి చేసిన తర్వాతే పంట పొలాలకు ప్రత్యేక పైపులైన్ ద్వారా విడుదల చేస్తున్నాం. మొదట్లో రసాయనాల నీరు అని కొంత మంది వెనకడుగు వేశారు. ప్రస్తుతం పంట దిగుబడులు సైతం బాగుండటంతో రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు. నీటి విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదు.

# ప్రమాదమని తెలిసినా.. పట్టించుకోరు

ఆదిలాబాద్: ప్రమాదమని తెలిసినా సంబంధిత అధి కారులు పట్టించు కోవటం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. తారు రోడ్డును గోదా ముల మాదిరి మారుస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. నిర్మల్ నుండి నిజామాబాద్ జిల్లా గుమ్మిర్యాల మీదుగా జగిత్యాల, కరీంనగర్, వరంగల్ తది తర జిల్లాలకు వెళ్లే అంతర్ జిల్లా రహదారిపై గత చాలా రోజులుగా వరి ధాన్యం సంచులు టప్పీ చేసి ఉంచారు. ఈ దృశ్యం కూడా అలాగే కనిపించింది. ఈ ధాన్యం సంచుల టప్పీ ఉండటం కారణంగా ఎదురెదురుగా వా హనాలు వస్తున్నప్పుడు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అలాగే రాత్రి సమయంలో ఎదురెదు రుగా వాహ నాలు వస్తున్నప్పుడు లైట్ ఫోకస్‌కు ఈ సంచుల టప్పీ కనిపించకుండా యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. మక్కలు, ధాన్యం ఆరబోయటం వలన గతంలో మునిపెల్లి గ్రామానికి చెందిన రాంపెల్లి శ్రీని వాస్ ఎదురుగా వస్తున్న ఇసుక



ట్రాక్టర్‌కు తన కారుతో ఢీకొట్టి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇలాంటి ప్రమా దాలు ఎన్ని జరిగినా సంబంధిత అధికారులు పట్టించు కోవటం లేదని పలువురు అసహనం వ్యక్తం చేశారు.

ఈ విషయాన్ని స్థానిక ఎస్పై రాహుల్ గైక్వాడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. రో డ్డుపై పంటలు ఆరపోయటం, ఎవరూ వ్యవహ రించిన చర్యలు తీసుకుంటా మన్నారు.

# అభివృద్ధి పేరుతో అక్రమ తరలింపు



వేములవాడ:అభివృద్ధి పనుల పేరుతో కొంత మంది గుత్తేదారులు ఇసుకను సొంత ప్రయోజనాలకు వినియోగించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అభివృద్ధి పనులకు ఇసుకకు అనుమతించిన అధికారులు అది ఏ మేరకు నిర్మాణాల వద్దకు తరలిస్తున్నారనేది పర్యవేక్షణ చేయకపోవడంతో గుత్తేదారులకు వరంగా మారింది. మూలవాగులో ఇసుక తీతకు అనుమతిస్తున్న అధికారులు దాని మీద పర్యవేక్షణ లేకపోవడంతో పెద్ద ఎత్తున గుత్తేదారులు సొంత నిర్మాణ పనులకు తరలిస్తున్నారు. పట్టణంలో పెద్ద ఎత్తున జరిగే నిర్మాణాలకు అక్రమంగా తీసుకెళ్తున్నారు. కొందరు గుత్తేదారులు ప్రభుత్వ పనులతో పాటు ప్రైవేటు వ్యక్తుల ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే అదనుగా భారీగా పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి ఇస్తున్న అధికారులు ఇసుక సక్రమంగా ప్రభుత్వ పనుల వద్దకు చేరుతుందా? లేదా? అనేది పర్యవేక్షించడం లేదు. యాభై శాతం ట్రిప్పులు ప్రైవేటు భవనాలకు డంపు చేస్తున్నా పట్టించుకున్న నాథుడు లేడు. వేములవాడ పట్టణంలో ఇటీవల పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, మిషన్ భగీరథ, మన ఊరు -మనబడి, సమీకృత మార్కెట్లు, సుందరీకరణ వంటివి కొనసాగుతున్నాయి. వీటికి అవసరమైన ఇసుక తీసుకెళ్లడానికి వేములవాడ మూలవాగు నుంచి రెవెన్యూ అధికారులు అనుమతి ఇస్తున్నారు. కొందరు గుత్తేదారులు సొంత ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేములవాడ పట్టణంలో డిసెంబరులో 25 రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు 198 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకకు రెవెన్యూ అధికారులు వేములవాడ శివారులోని జయవరం వైపు మూలవాగు ప్రాంతంలో అనుమతి ఇచ్చారు. పట్టణంలో జరుగుతున్న పనులకు ఏ మేరకు ఇసుక అవసరమవుతుందనేది ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారుల అంచనా మేరకు రెవెన్యూ అధికారులు అనుమతిచ్చారు. వాగు వద్ద ట్రాక్టర్లకు అనుమతి పత్రాలిచ్చే రెవెన్యూ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరించడంతో అనుమతి పొందిన ట్రాక్టర్లతో పాటు అనుమతి లేని వాహనాల ద్వారా భారీగా తరలిస్తూ గుత్తేదారులు అక్రమ రవాణాకు తెర తీస్తున్నారు. మరోవైపు పట్టణంలో పెద్ద ఎత్తున ప్రైవేటు భవన నిర్మాణాలు కొనసాగుతున్నా ఏ ఒక్క దానికి కనీసం ట్రిప్పు ఇసుకకు కూడా అనుమతి పొందకపోవడం గమనార్హం. దీన్నిబట్టి ఏ స్థాయిలో పక్కదారి పడుతుందో ఊహించవచ్చు. రాత్రి వేళల్లోనూ కొంత మంది అక్రమార్కులు మూలవాగు నుంచి భారీగా డంపు చేస్తున్నారు. వర్షాకాలంలో పెద్ద ఎత్తున మూలవాగు ప్రవహించడంతో నాణ్యమైన ఇసుక నిల్వ అయింది. వాగులో నీటి ప్రవాహం తగ్గిపోవడంతోనే ఇసుకాసురులు అక్రమంగా తరలించడం మొదలు పెట్టారు. దీంతో రోజు రోజుకు వాగు ఖాళీ అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిఘా పెంచి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ అవసరాలకు ఇసుక తీతకు అనుమతిస్తున్నాం. అభివృద్ధి పనుల పేరుతో ఇసుకను పక్కదారి పట్టించే వారిపై చర్యలు తీసుకుంటాం. వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు చేపడుతున్న పనులకు ఏ మేరకు అవసరమవుతుందనేది అంచనా వేసిన తరవాత అందుకనుగుణంగా అనుమతిలిస్తున్నాం.

# ఊసే లేని కొత్తపల్లి మినీ ట్యాంక్‌బండ్ పనులు

కరీంనగర్ :చెరువుకు సరికొత్త అందాలు జోడించి పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచాలని ప్రభుత్వ ప్రయత్నం నీరసించింది. అట్టహాసంగా ప్రారంభంపై అలసత్వం ప్రదర్శిస్తుండటంతో మినీ ట్యాంక్ బండ్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ఏడేళ్లైనా అతీగతి లేదు. పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నా పురోగతి కనిపించడం లేదు. మిషన్ కాకతీయలో భాగంగా 'మన ఊరు మన చెరువు' పథకం కింద ప్రతి నియోజకవర్గానికి ఒక మినీ ట్యాంక్ బండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి ఊర చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. రూ.5.06 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం 12 జూన్ 2016న పనులకు శ్రీకారం చుట్టింది. ఈ పనులను దక్కించుకున్న కేఆర్‌ఎంఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ టెండర్ ఒప్పందం ప్రకారం 18 నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉండగా, ఏళ్లు గడుస్తున్నా ముందుకు సాగకపోగా అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నీటి పారుదల శాఖ అధికారులు సదరు కన్‌స్ట్రక్షన్ కంపెనీని తొలగించి మిగిలిన పనులను మరో కంపెనీతో చేయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొత్తపల్లి మినీ ట్యాంక్ బండ్ పనులు పూర్తయ్యాయి. సుందరీకరణ పనులు చేయాల్సి ఉంది. మినీ ట్యాంక్ బండ్ కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీ పనులు చేసేందుకు రావడం



లేదు. పలుమార్లు సమాచారం అందించినా ముందుకు రాకపోవడంతో రెండు నోటీసులు జారీ చేశాం. మరో నోటీసు జారీ చేసి కాంట్రాక్టును రద్దు చేయాలని ఉన్నతాధికారులు ఆలోచనలు చేస్తున్నారు. చెరువు కట్టను విస్తరించి సైడ్‌వాల్, బండకట్టు పనులు పూర్తయినప్పటికీ బతుకమ్మ, వినాయక నిమజ్జన ఘాట్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. కట్టపై పారాఫిట్ వాల్ నిర్మించి రేలింగ్ పనులు, చుట్టూ డ్రైనేజీ నిర్మించాల్సి ఉంది. కట్టకు అదనపు అందాలను జోడించేందుకు విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కట్టను ప్రధాన రహదారిని కలుపుతూ చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొత్తపల్లి చెరువు సరికొత్త అందాలు సమకూరాలంటే పై పనులన్నీ చేపట్టాల్సి ఉంది. కానీ ప్రస్తుతం కొన్నేళ్లుగా పనులు కొనసాగకపోవడంతో కొత్తపల్లి చెరువు బోసిపోతోంది.

# పేరుకే ఈనామ్.. దోపిడీ తథ్యం!

మహబూబాబాద్ : ఈనామ్ రాకతో మార్కెట్‌లో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనుకున్న అన్నదాతకు నిరాశే మిగిలింది. ఉమ్మడి జిల్లాలోని కేసముద్రం, మహబూబాబాద్, జనగామ, నర్సంపేట, పరకాల, వరంగల్ మార్కెట్లలో ఈనామ్ విధానం ప్రారంభించారు. ఆరేళ్లు దాటుతున్నా ఎక్కడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. చివరకు ఆన్‌లైన్ చెల్లింపులూ చేయడం లేదు.. ప్రస్తుతం రైతులు వానాకాలం పంటలు ధాన్యం, పత్తి, మొక్కజొన్న విక్రయించేందుకు మార్కెట్లకు వస్తున్నారు. ఇక్కడ కమీషన్ ఏజెంట్లు, వ్యాపారుల హవానే నడుస్తోంది. ఒక్కో మార్కెట్‌లో ఒక్కో రకంగా రైతులను దోపిడీ చేస్తున్నారు.. ఈనామ్ పూర్తిస్థాయిలో అమలు అయితే కూలీ ఛార్జీలు తప్పితే ఒక్కపైసా రైతు ఎవరికీ చెల్లించాల్సిన అవసరం లేదు.. ఈనామ్ అమలు చేస్తున్నామని చెబుతున్న మార్కెట్లలో కేవలం టెండర్లకు మాత్రమే పరిమితం కావడంతో దోపిడీ ఎప్పటిలాగే కొనసాగుతోంది.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గతంలో కేసముద్రం, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లలో ప్రత్యక్ష పద్ధతిలో ఖరీదు నిర్వహించారు. ఎలాంటి కమీషన్ లేకుండా అదేరోజు చెల్లింపులు జరిగేవి. కొద్ది రోజులుగా కొంత మంది వ్యాపారులు చెక్కులకు బదులుగా నగదు చెల్లిస్తూ 1 శాతం కోత పెడుతున్నారు. ఈ రైతు పేరు కొసని శ్రీనాథ్. ఊరు కేసముద్రం మండలం ధన్నసరి. వారం రోజుల కిందట కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో 25 బస్తాల ధాన్యం విక్ర



యించారు. ఓ ట్రేడింగ్ కంపెనీకి చెందిన వ్యాపారి క్వింటాలుకు రూ.2414 చొప్పన ఖరీదు చేశారు. సాయంత్రం తూకం పూర్తి కావడంతో మార్కెట్ కార్యాలయంలో తక్‌పట్టీ తీసుకొని ట్రేడింగ్ కంపెనీ వద్దకు వెళ్లారు. లెక్క చేసి మొత్తం డబ్బులు రూ.38,551 నుంచి రూ.458 హమాలీ ఖర్చులు పోను రూ.38,092 చెల్లించాల్సి ఉన్నట్లు తక్‌పట్టీపై రాశారు. డబ్బులు తీసుకున్న ఆ రైతు లెక్క సరిచూసుకోగా రూ.37,712 మాత్రమే ఉన్నాయి. ఇదేమిటని ప్రశ్నించగా నగదు చెల్లిస్తున్న కారణంగా 1 శాతం కోత పెట్టి ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయం బయట తెలియకూడదనే చిట్టీపై రాయలేదని చెప్పడం కొసమెరుపు.. ఇది ఒక రైతు శ్రీనాథ్ పరిస్థితి కాదు.. మార్కెట్లో నిత్యం సరకులు విక్రయిస్తున్న వందలాది రైతులది ఇదే పరిస్థితి....

# బొగ్గు బ్లాకుల వేలంతో తీవ్ర నష్టం



భూపాలపల్లి : గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో భారాస ఆధ్వర్యంలో పోరు దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జనవరిలో బొగ్గు బ్లాక్‌లను కేంద్ర ప్రభుత్వం వేలం వేయనుందని పేర్కొన్నారు. దీంతో సింగరేణి సంస్థ, కార్మికుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలగనుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని కోరారు. సింగరేణి రాష్ట్రానికే తలమానికంగా ఉందని.. వేలం ద్వారా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడం తగదని చెప్పారు. కంపెనీలో వారసత్వ ఉద్యోగాల కింద 20 వేల మంది కొత్తగా కొలువులు పొందారని తెలిపారు. వారందరికీ 30- 35 ఏళ్ల సర్వీసు ఉండనుందని, కేంద్రం నిర్ణయాలతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. భాజపాకు అనుకూలమైన వ్యక్తుల ఆస్తులను పెంచడానికే బొగ్గు బ్లాకులు వేలం వేస్తున్నారని ఆరోపించారు.

## వార్డుకో మైదానం.. ఎప్పటికో!

భూపాలపల్లి:అసౌకర్యాలతో కనిపిస్తున్న సుభాష్‌కాలనీలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం పురపాలక సంఘం పరిధిలో యువత, విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గత ఏప్రిల్‌లో చెప్పగా..

ఇప్పటికీ పూర్తి స్థాయిలో ఏర్పాటు కాలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి వార్డుకో ప్రాంగణం ఏర్పాటు చేయాల్సి ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆ పరిస్థితి లేదు. ఏదో మొక్కుబడిగా ఏర్పాటు చేసిన మూడింటిని పరిశీలిస్తే... కనీసం ఆటలు ఆడుకునేలా కనిపించడం లేదు.

# ఉపాధి కూలీల హాజరు ఇక ఆన్‌లైన్

దస్తురాబాద్, :ఉపాధి హామీ కూలీల హాజరు, అక్రమాల అడ్డుకట్టపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టాయి. అందులో భాగంగా నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్) ద్వారా హాజరుకు ఆదేశాలిచ్చాయి. అందుకు అనుగుణంగా మార్గదర్శకలను జారీ చేశారు. ఇప్పటి వరకు కూలీల హాజరు నమోదు మ్యానువల్‌గా జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్ తీసుకురాగా, నేటి నుంచి పక్కగా అమలు చేసేందుకు అధికార యాంత్రాంగం ఏర్పాట్లు చేసింది. కూలీల మాజరు, పని చేసే చోటు తదితర వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చన్నారు. ఆరు నెలలుగా ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న కొన్ని మార్పులకు అధికారులకు అవకాశం ఉండేది. నేటి నుంచి సర్దుబాట్లకు అవకాశం ఉండదు. ఇక నుంచి కూలీల హాజరు, వివరాలను నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ (ఎన్ఎంఎంఎస్)లోనే నమోదు చేయాలి. యాప్ ద్వారా హాజరు తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత పెంచేందుకు దీనిని ప్రవేపెట్టింది. దీంతో కూలీలపై ప్రతి రోజూ ఆన్‌లైన్ పర్యవేక్షణ ఉంటుంది. గ్రామస్థాయిలో ఈజీఎస్ ఫీల్ట్ అసిస్టెంట్లు యాప్ డౌన్‌లోడ్ చేసుకొని, అందులో వివరాలను నమోదు చేసి, రిజిస్టర్ చేసుకోవాలి. ఇప్పటి వరకు మస్టర్ల ద్వారా పనుల వద్దకు వెళ్లిన క్షేత్ర సహాయకుడు, కూలీల వివరాలు నమోదు చేసుకునేవాడు. ప్రస్తుత విధానం ద్వారా నేరుగా పని ప్రదేశంలో ఉండి, మొబైల్ యాప్‌లో రెండుసార్లు నిక్షిప్తం



చేయాలి. క్షేత్ర సహాయకులు నిత్యం ఉదయం 7 నుంచి 11 గంటలలోపు.., మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటలలోపు క్షేత్రస్థాయిలో కూలీల వివరాలు నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్(ఎన్ఎంఎంఎస్)లో పొందుపర్చాలి. 20 మంది కూలీలకు పైగా ఉంటే ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి. దీని వల్ల అలా వచ్చి, వెళ్లేందుకు వీలు ఉండదు.

ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగకుండా ప్రభుత్వం నూతనంగా ఎన్ఎంఎంఎస్ మొబైల్ యాప్ ప్రవేశ పెట్టింది. ఇకపై కూలీలు చేస్తున్న పని ప్రదేశం, పని చేస్తున్న ఫొటోలను ప్రతి రోజూ అందులో ఆప్‌లోడ్ చేయాలి. ఈ విధానాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. పనికి వచ్చిన కూలీలకు మాత్రమే డబ్బుల చెల్లింపులు చేపట్టనున్నారు. ఫొటోలు అప్‌లోడ్ చేస్తేనే కూలీ చెల్లిస్తారు.

# ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడితే జరిమానా

సిరిసిల్ల: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధంపై కఠిన చర్యలు చేపట్టే దిశగా జరిమానా వేయాలని మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయించింది. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి అధ్యక్షతన సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలో ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2022 ప్రకారం, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ట్, పాలిథిన్ క్యారీ బ్యాగుల నిషేదం ఉందని ఎవరైనా భద్రపరిచినా, విక్రయించినా భారీ జరిమానా వేయాలని కౌన్సిల్ నిర్ణయించింది. రూ.1000 నుంచి రూ.25 వేల వరకు జరిమానా వేయనున్నారు. ఒకసారి వాడి వదిలేసిన పాలిథిన్ కవర్లతోపాటు ఇతర వస్తువులు వాడడంపై నిషేధం అమలులో ఉండడంతో అతిక్రమించిన వారికి రూ.1000 నుంచి రూ.10 వేల వరకు జరిమానా విధించడానికి పరిపాలన పరమైన ఆమోదం తెలిపారు. దీంతోపాటు పాత బస్టాండ్‌లోని 26 దుకాణాలు, కూరగాయాల మార్కెట్‌లో 41 దుకాణాలు, కొత్త బస్టాండ్ ఏరియాలో 11 దుకాణాలు, మినీస్టేడియంలో 5 దుకాణాలు, మొత్తం 83 దుకాణాలను ప్రభుత్వ రేట్ల ప్రకారం అవసరం ఉన్నవారికి నేరుగా కేటాయించడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 కార్యక్రమంలో రూ.23.50 లక్షలతో శానిటేషన్ నిర్వహణ, లిట్టార్ బిన్స్ కొనుగోలు,
పెన్సింగ్, దివ్యాంగుల కోసం ప్రత్యేక టాయిలెట్ల ఏర్పాటుకు రూ.8.90 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి మాట్లాడుతూ ప్రజల అవసరాల




దృష్ట్యా 24 అంశాలను ఎజెండాలో చేర్చి చర్చించినట్లు, వాటికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ సమావేశాన్ని నామమాత్రంగా నిర్వహించారని, బీఆర్ఎస్ కౌన్సిలర్లు కోరం ఉందని ఇష్టానుసారంగా ముగించారని బీజేపీ ఫ్లోర్ లీడర్ బోల్గం నాగరాజు, కౌన్సిలర్ భాస్కర్ ఆరోపించారు. 24 అంశాల ఎజెండాతో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశం కేవలం 41నిమిషాల్లోనే ముగించారన్నారు. విలీనగ్రామాల ప్రజలకు అన్యాయం జరుగుతున్నా ప్రతిపక్షంగా ఎంత మొత్తుకున్నా పాలకపక్షం పట్టించుకున్నా పాపాన పోవడం లేదన్నారు. 'మున్సిపాలిటీ వద్దు.. గ్రామ పంచాయతీ ముద్దు' అనే నినాదంతో పోరాటం చేస్తామన్నారు.

# ఆయిల్‌పామ్ సాగులో లక్ష్యాన్ని అధిగమించాం

వనపర్తి: జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని అధిగమిం చామని జిల్లా ఉద్యానశాఖ అధికారి సురేష్ తెలిపారు. జిల్లాలో మూడు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా జూలైలో కార్యాచరణ మొదలు పెట్టామన్నారు. డిసెంబరు నెలాఖరు వరకు 787 మంది రైతులు 3,042 ఎకరా ల్లో ఆయిల్‌పాం సాగు చేశారన్నారు. కలెక్ట ర్ ప్రోత్సాహంతో ఇది సాధ్యమైందన్నారు. మరో మూడు వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటల సాగు లక్ష్యంగా పని చేస్తున్నామని అందుకు అనుగుణంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు తమని సంప్ర దించాలని కోరారు.ఆయిల్‌పామ్ తోటల సాగు కోసం ప్రభుత్వం ఫ్రీ యూనిక్ ఇండియాప్రైవేటు లిమిటెడ్‌తో కలిపి రైతులు త్రైపాక్షిక ఒప్పందం చేసుకుంటు న్నట్లు ఉద్యానశాఖఅధికారి సురేష్ తెలిపారు. ప్రభుత్వం, ఫ్రీ యూనిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సహకారంతో ఆయిల్ పామ్ తోటల సాగు



జరుగుతుందన్నారు. పరస్పర ఒప్పంద అంగీకార పత్రంతో ప్రభుత్వ నిబంధనల మేరకు కంపెనీ రైతుల నుంచి ఆయిల్‌పామ్ పంట గెలలను కొంటుందని వివరించారు.వనపర్తి జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన రైతు ముష్టి బాలీశ్వరయ్య కంపెనీ, ప్రభుత్వంతో చేసుకున్న అంగీకార పత్రాన్ని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సమక్షంలో స్వీకరించారు.

# చిత్తశుద్ధి లేక చెత్త వృద్ధి

సత్తుపల్లి : పట్టణాన్ని సుందరీకరిస్తున్నామని పాలకులు ఒక వైపు చెబుతున్నారు. మరోవైపు అధికారులు తమ పర్యవేక్షణ లోపంతో ఆ స్వచ్ఛ లక్ష్యాన్ని పక్క దారి పట్టిస్తున్నారు. పట్టణంలోని తామర చెరువు సమీపంలోని మూసివేసిన పాత ఎన్టీఆర్ కాలువలో చెత్తాచెదారంతో నిండిపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. తామర చెరువులో కూడా పిచ్చిమొక్కలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు కన్పిస్తున్నాయి. సత్తుపల్లికి కొమ్మేపల్లిలో కేటాయించిన డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో పాటు పట్టణంలో పలువురు వ్యాపారస్థులు వ్యర్థాలను అక్కడ వేయడంతో గుట్టగుట్టలుగా చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇదేమని ప్రశ్నిస్తే పరిష్కారం చూపుతామని అధికారులు చెబుతున్నారేగానీ ఆచరణలో శూన్యమని ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వస్తున్నారు. ఆహ్లాదం కోసం తామర చెరువు వైపునకు వచ్చే ప్రకృతి ప్రేమికులు అటు వైపు వెళ్లడమే మానేశారు. పట్టణంలో అన్ని వ్యర్థాలను ఇక్కడే పడవేస్తున్నారు. పట్టణంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో వ్యర్థాలను ప్రత్యేకంగా అధికా రులు తరలిస్తున్నప్పటికీ వారికి రుసుం చెల్లించాల్సి వస్తుందనే కారణంగా వ్యాపారస్థులు వ్యర్థాలను రాత్రి సమయాల్లో తీసుకొచ్చి పడేస్తున్నారు. మునిసిపాలిటీ ట్రాక్టర్లు కొన్ని చెత్తను ఇక్కడే వేస్తున్నట్లు సమాచారం. ఇంకా చెత్తను రాత్రిప గలూ తేడాలేకుండా తగులబెట్టడంతో సమీప ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో



ఇబ్బందిపడుతున్నారు.గుట్టగుట్టలుగా చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇదేమని ప్రశ్నిస్తే పరిష్కారం చూపుతామని అధికారులు చెబుతున్నారేగానీ ఆచరణలో శూన్యమని ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వస్తున్నారు. ఆహ్లాదం కోసం తామర చెరువు వైపునకు వచ్చే ప్రకృతి ప్రేమికులు అటు వైపు వెళ్లడమే మానేశారు. పట్టణంలో అన్ని వ్యర్థాలను ఇక్కడే పడవేస్తున్నారు ఇక చెత్తపై పందులు, కుక్కలు స్వైరవిహారం, దోమలవ్యాప్తి చెప్పనలవికాకుండా ఉంది. తామరచెరువు, పాత ఎన్టీఆర్ కాలువలను డంపింగ్‌యార్డుకు కేటాయించలేదు.

# చెరువు కట్ట నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



పెద్దమందడి, : వెల్టూరు గోపాల సముద్రం చెరువు కట్ట మరమ్మతు పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సూచించారు. చెరువు కట్ట మరమ్మతు పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంత్రి వచ్చిన కొద్ది సేపటికి అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని శాశ్వతమైన పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. చెరువు పనుల్లో వేగం పెంచాలని, సకాలంలో పనులను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారి ఎస్ఈ సత్యశీలారెడ్డికి, కాంట్రాక్టర్ రంగారెడ్డికి సూచించారు. చెరువులో ఒండ్రు మట్టి తీయాలని అందుకు గ్రామాల్లో దండోరా వేయించాలని సూచించారు. గోపాల సముద్రం చెరువు నిండితే భూగర్భ జలాలు పెరుగుతాయని, సాగు విస్తీర్ణం పెరుగుతుందని రైతులు సుభీక్షంగా ఉంటారని అన్నారు. రాబోయే రోజుల్లో గోపాల సముద్రాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతామని, చెరువు కట్టపై బీటీ రోడ్డు వేయడం జరుగుతుందని అందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు, తండా వాసులకు, మండల జిల్లా కేంద్రానికి రాకపోకలకు అనువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రఘుపతిరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు రాజప్రకాష్‌రెడ్డి, చిన్న, రఘు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు బేఖాతర్-యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు



మునుగోడు,:మునుగోడులో నిబంధలకు పాతర వేస్తున్నారు. అనుమతి లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత శాఖాదికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. వ్యవసాయ భూముల్లో కొందరు వ్యాపార సముదాయాల కోసం అక్రమంగా నిర్మాణాలు సాగిస్తున్నారు. పభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నా సంబంధిత శా ఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రధాన రహదారు ల వెంట సాగు భూముల్లో అనుమతులు లేకుండానే అక్ర మార్కులు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపిస్తున్నారు. దీనికి మునుగోడులో అక్రమ నిర్మాణాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. మునుగోడులోని భూముల ధరలకు ఇటీవల రెక్కలు వచ్చాయి. ప్లాట్లు ఒక గజానికి ప్రధాన కూడలి స్థలాల్లో రూ.20వేలు, నివాసాలకు దూరంగా, లోపటికి ఉన్న స్థలాలకు రూ.5 వేల లోపు పలుకుతుంది. ఇటీవల ఒక్కసారిగా భూముల ధరలు 5 నుంచి 10 రెట్లు అమాంతం పెరిగింది. భూములకు డిమాండ్ పెరగడంతో వ్యాపారులు మా ర్కెట్ ధరలకు అనుగుణంగా తక్కువ ధరకు వచ్చే సాగు భూములపై దృష్టి సారించారు. దీంతో వ్యవసాయానికి సంబంధించిన ప్రైవేటు భూములతో పాటు ప్రభుత్వ భూములను సైతం వదిలి పెట్టకుండా క్రయ విక్రయాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలను అక్రమంగా నిర్మిస్తున్నారని పలువు రు ఆరోపిస్తున్నారు. ఈ పనులు రా త్రివేళల్లో చకచక సాగుతున్నాయని పేర్కొంటున్నారు. ప్రధాన రహదారుల నుంచి వివిధ స్థాయిల అధికారులు ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ అక్రమ నిర్మాణ పనులను కనీసం కన్నెత్తి చూడకపోవటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ పనులతో కోట్లాది రూపాయల స్వప్రయోజనాలు పొందుతున్న అక్రమార్కులతో అధికారులు చేతులు కలిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణ పనులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా అందుకు సంబంధించి అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు చేయాలంటే ని బంధనల ప్రకారంముందుగా ఆ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పు చేయాల్సి ఉంటుంది. అందుకు రెవెన్యూ అధికారుల ద్వారా నాలా అనుమతులు పొందాలి. ప్రభుత్వ భూ ముల్లో మాత్రం నిర్మాణా లకు ఎలాంటి అనుమతులు లేవని నిబంధనలు ఉన్నాయి. అందుకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయి.

# అధ్వానంగా ప్రాజెక్టు రోడ్డు

ఆత్మకూర్, : ఉమ్మడి జిల్లాలకు వరప్రదాయినిగా ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు వస్తున్న ప్ర కృతి ప్రేమికులకు రోడ్డు వసతి సౌకర్యం అను కూలంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి నందిమల్ల, మూలమల్ల గ్రామాల మీదుగా ఆత్మకూర్ మండల కేంద్రం చేరే వరకు 11 కిలో మీటర్ల మేర రూ.8కోట్ల 50 లక్షల ప్రాజెక్టు నిధుల తో 2016లో మంజూరు అయింది. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. మొదట్లో పనులు వడివడిగా ప్రారంభించిన గుత్తేదారులు నిధులు సరిపోవడం లేదని మధ్యలోనే విస్తరణ పనులు నిలిపివేశారు. రోడ్డుపై కంకర, డస్ట్ వేసి వదిలేయడంతో వాహ నాలు వెళ్లిన ప్రతీసారి ధుమ్ము, ధూళి చేరి ముం దుగా వస్తున్న వాహనాలను గుర్తించలేనంతగా ఉండడంతో రోజువారీగా ప్రమాదాలు జరుగుతు న్నాయి. రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఇది వరకు ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా చేప ట్టారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నిధులు లేని కార ణంగా రోడ్డు మధ్యలోనే నిలిచిపోయిందని అధికా రులు అంటున్నారు. ప్రాజెక్టు



కుడి, ఎడమ కాలువల ద్వారా నీరు విడుదల చేస్తున్న క్రమంలో సాగు రైతులు ప్రతీ పంటకు పన్నులు కట్టేవారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టాక పన్నులు రద్దు చేయడంతో ప్రాజెక్టు నిధులు సమకూరడం లేదని అధికా రులు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు స్పందించి పంచాయతీరాజ్ శాఖకు రోడ్డును బదులాయించి తక్షణమే ప్రాజెక్టు రోడ్డు విస్తరణ పనులు చేపట్టా లని నందిమల్ల, మూలమల్ల గ్రామాల ప్రజలు, ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు వస్తున్న ప్రయాణికులు కోరుతున్నారు.

# ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరు



పాలమూరు, : ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీఎన్‌జీవోస్ నిస్వార్థంగా రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.రాజీవ్‌రెడ్డి, ఆర్.చంద్రా నాయక్, కోశాధికారి డా.కృష్ణమోహన్‌లు అన్నారు. జిల్లా కేం ద్రంలోని టీఎన్‌జీవోస్ హాలులో టీఎన్‌జీవో మహ బూబ్‌నగర్ పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో ఆటుపోట్లను తట్టుకుని పనిచేస్తున్న సమయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా సంఘం నీడలో పరిష్కరించుకుందామని పిలు పునిచ్చారు. పట్టణ అధ్యక్షుడిగా పి.మహేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా డి.కర్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా బి. కృష్ణకుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండారి రాధిక, కోశాధికా రి చాంద్‌పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్‌బాబు, ప్రచార కార్యదర్శి రాజ్‌కుమార్, సభ్యులుగా ఎన్.నరేష్ కుమార్ నాయుడు, ఎ.రోహిణి, అసోసి యేట్ అధ్యక్షుడిగా పి.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షు లుగా ఎండీ షౌకత్‌అలీ, బీఎస్ రవిరాజ, కె.రవీందర్, వి.శైలజ, సహాయ కార్యదర్శులుగా ఎ.రమేష్, జి.శ్రీనివాస్, అజీమొద్దీన్, ప్రచార కార్యదర్శి బడిదుద్దీన్, సభ్యులుగా ఎస్.రాజేందర్, వివేక్, కె.ప్రణీన్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. కమిటీని ఘనంగా సత్కరించారు.

## ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

నిజామాబాద్ :భారతీయ సంస్కృతిలో ఆలయాలకు ప్రత్యేక స్థానం ఉందని, వాటి పవిత్రతను కాపాడుతూనే.ధర్మపరిరక్షణలో మమేకం కావాలని అవధూత దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ అన్నారు. జిల్లాకేంద్రంలోని గంగాస్థాన్ ఫేస్-2 ఉత్తర తిరుపతి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.
స్వామిజీ హాజరై పూజలు చేశారు. ఉత్తర తిరుపతి క్షేత్రం ఇందూరుకే ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్టీ సభ్యులు హెచ్.సంపత్, జలందర్, భక్తులు పాల్గొన్నారు.

# మనఊరు - మనబడిలో

## ప్రజలను భాగస్వాములుగా చేయండి



నిర్మల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు – మనబడి కార్యక్రమంలో ప్రజలను, విద్యార్థులను, దాతలను భాగ స్వాములుగా చేయాలని, ఒక్క ప్రభుత్వ బాధ్యతగా భావించరాదని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన సమీక్ష నిర్వహిం చారు. పేద విద్యార్థుల కోసం నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 82.03 కోట్ల అంచనాతో 260 పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి కావస్తున్నట్లు అధికారులు వివరించారు. పనులు వేగవంతం చేసి జనవరి 10 లోగా పూర్తికి మంత్రి ఆదేశించారు. కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, డీఈవో రవీందర్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈవోలు పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత, పరిశో దనాసక్తిని వెలికితీసే లక్ష్యంతో సైన్స్ ఫెయిర్ నిర్వహణకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశించారు. జనవరి 9, 10, 11 తేదీల్లో మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలోని స్థానిక సెయింట్ ?థామస్ హైస్కూల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్ ఏర్పాట్లపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కలెక్ట రేట్‌లో సమీక్ష నిర్వహించారు. ముందుగా రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 516 మంది విద్యార్థులు, 280 మంది ఇన్‌స్పైర్ విజేతలతో పాటు గైడ్ టీచర్లు పాల్గొ ననున్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి ప్రదర్శన కాబట్టి వివిధ ప్రాంతాల నుంచి భారీసంఖ్యలో సందర్శ కులు వచ్చే అవకాశం ఉందని, దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలన్నారు.

# రవి బిష్ణయ్ అరుదైన ఘనత




ఇటీవల కాలంలో భారత జట్టులో ఎంతోమంది యువ ఆటగాళ్లు సత్తా చాటుతున్నారు అన్న విషయం తెలిసిందే. భారత జట్టులో ఛాన్సులు దక్కించుకున్న ఎంతోమంది యంగ్ ప్లేయర్లు తమ ఆట తీరుతో ఆకట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇక అంతర్జాతీయక్రికెట్ లోకి ఎంట్రీ ఇచ్చిన తక్కువ సమయంలోనే ఇక జట్టులో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్న ఆటగాళ్లు కూడా ఎక్కువగా కనిపిస్తున్నారూ అని చెప్పాలి. అంతేకాదు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించే ర్యాంకింగ్స్ లో తమ ర్యాంకును అంతకంతకు మెరుగుపరుచుకుంటూ ఉన్న క్రికెటర్లు కాస్త ఎక్కువగా కనిపిస్తున్నారు. కాగా టీమిండియా ఇటీవల వరల్డ్ కప్ ముగిసిన వెంటనే ఆస్ట్రేలియా జట్టుతో టి20 సిరీస్ ఆడింది. ఇక ఈ టి20 సిరీస్ లో భాగంగా యంగ్ బౌలర్ రవి బిష్ణయ్ భారత జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే తన అద్భుతమైన బౌలింగ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు అని చెప్పాలి. భారత జట్టు విజయాల్లో కీలకపాత్ర వహించాడు. ఇక ఈ సిరీస్ లో భారత జట్టు 4 – 1 తేడాతో ఘన విజయాన్ని సాధించి ఆస్ట్రేలియాను చిత్తు చేసింది. అయితే ఇక ఇలా టి20 సిరీస్ లో చేసిన ప్రదర్శనకు గాను ఇటీవల ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్ లో రవి బిష్ణయ్ ఏకంగా టి20 ఫార్మాట్లో బౌలర్ ర్యాంకింగ్స్ లో నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నాడు అని చెప్పాలి. ఈ క్రమంలోనే అతనిపై అందరూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. టీమిండియా యువ స్పిన్నర్ రవి బిష్ణయ్ టి20 ఫార్మాట్లో నెంబర్ వన్ బౌలర్గా అవతరించడంతో ఒక అరుదైన ఘనత సాధించాడు. భారత జట్టు తరుపున స్టార్ ఫేసర్ గా కొనసాగుతున్న బుమ్రా తర్వాత ఇలా పొట్టి ఫార్మాట్లో నెంబర్ వన్ ర్యాంకును సొంతం చేసుకున్న బౌలర్గా నిలిచాడు రవి బిష్ణయ్. గతంలో బుమ్రా ఒక్కరే టి20 లో నెంబర్ వన్ ర్యాంకు సాధించాడు. ఇక ఇప్పుడు బిష్ణయ్ ఈ ఘనత అందుకోగా.. వీరిద్దరూ మినహా మరే భారత బౌలర్ నెంబర్ వన్ ర్యాంక్ సాధించలేదు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలో టి20లోకి ఎంట్రీ ఇచ్చాడు రవి బిష్ణయ్. ఇక ఇప్పటివరకు ఓవరాల్ గా 21 టీ20 మ్యాచ్లలో 34 వికెట్లు తీశాడు


# గంభీర్ పై శ్రీశాంత్ కామెంట్?




టీమిండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ గురించి భారత క్రికెట్ ప్రేక్షకులకు కొత్తగా పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే ఇప్పుడు భారత మాజీగా కొనసాగుతున్న గౌతమ్ గంభీర్ ఒకప్పుడు భారత క్రికెట్లో మాత్రం మోస్ట్ వాంటెడ్ క్రికెటర్ గా కొనసాగాడు. ఏకంగా డేర్ అండ్ డాషింగ్ ఓపెనర్ గా ప్రస్తానాన్ని కొనసాగించాడు అని చెప్పాలి. భారత జట్టు ధోని కెప్టెన్సీలో రెండు వరల్డ్ కప్ లు గెలిచింది అన్న విషయం అందరికీ తెలుసు. అయితే ఈ రెండు వరల్డ్ కప్ లో గెలవడంలో.. గౌతమ్ గంబీర్ ఓపెనర్ గా పోషించాడు అన్న విషయం తెలిసిందే. చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అద్భుతమైన ఇన్నింగ్స్ లు ఆడివరల్డ్ కప్ టోర్నీలలో భారత జట్టు విజయపతంలో ముందుకు నడవడంలో కీలకపాత్ర వహించాడు గౌతం గంభీర్.అయితే గంభీర్ తన అగ్రెసివ్ ఆటతీరుతో ఎప్పుడో ప్రత్యర్థి బౌలర్లకు ముచ్చెమటలు పట్టిస్తూ ఉంటాడు అన్న విషయం తెలిసిందే. అయితే గంభీర్ ఆటలో మాత్రమే కాదు ప్రవర్తనలో కూడా ఇలాంటి దూకుడే ఉంటుంది.

ఈ క్రమంలోనే అతను క్రికెటర్ గా కొనసాగుతున్న సమయంలో.. ఎంతో మంది ప్రత్యర్థులతో గొడవలు పెట్టుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. ఏదైనా సరే ముక్కు సూటిగా మాట్లాడే గంభీర్ ఇలా వివాదాలతో కూడా చాలాసార్లు వార్తల్లో హాట్ టాపిక్ గా మారిపోయాడు. అయితే ఇక ఇప్పుడు మాజీ క్రికెటర్ గా మారిన తర్వాత కూడా గంభీర్ లో ఇలాంటి దూకుడు ఎక్కడ తగ్గలేదు అని చెప్పాలి. ప్రస్తుతం ఈ మాజీ ఓపెనర్ లెజెండ్స్ లీగ్ క్రికెట్లో ఆడుతున్నాడు. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన మ్యాచ్లో గౌతమ్ గంభీర్ మరోసారి గొడవపడ్డాడు. ఈ టోర్నీలో తన ప్రత్యర్థి ఆటగాడిగా కొనసాగుతున్న టీమిండియా మాజీ ప్లేయర్ శ్రీశాంత్, గంభీర్ కి మధ్య వాగ్వాదం జరిగింది. అయితే గొడవ అనంతరం గంభీర్ ఇన్స్టా పోస్ట్ పై శ్రీశాంత్ కామెంట్ పెట్టాడు. నువ్వు నన్ను చాలా సార్లు ఫిక్సర్ అన్నావు. నువ్వు ఏమైనా సుప్రీంకోర్టు కంటే ఎక్కువా? అంపైర్లను కూడా దూషించావు. ఎప్పుడు సహచర క్రికెటర్లతో గొడవ పడతావు. నిన్ను దేవుడు కూడా క్షమించడు. ఆయన అన్ని చూస్తున్నాడు అంటూ రాసుకొచ్చాడు శ్రీశాంత్.

# గుజరాత్ టైటాన్స్‌కు మరో బిగ్ షాక్..?



2024 ఐపీఎల్ సీజన్ కోసం ఇప్పటినుంచే బీసీసీఐ సన్నాహాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే డిసెంబర్ 19వ తేదీన మినీ వేలం ప్రక్రియ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఇక ఐపీఎల్ లో పాల్గొంటున్న 10 టీమ్స్ కూడా తమ జట్టు నుంచి వదులుకోబోయే ఆటగాళ్ల వివరాలను ఇప్పటికే సమర్పించాయ్. అంతేకాదు కొంతమంది ఆటగాళ్ళను ఆయా టీమ్స్ రిటైన్ చేసుకున్నాయి అన్న విషయం తెలిసిందే. అయితే చాలా టీమ్స్ తమకు కావాల్సిన ఆటగాళ్లను ఇతర టీమ్స్ నుంచి తమ జట్టులోకి తీసుకుంటూ ఉండడం కూడా చూస్తూ ఉన్నాం. ఇలాంటి సమయంలో కొన్ని టీమ్స్ కి మాత్రం ఊహించని షాక్ లు తగులుతున్నాయి. ఇక గుజరాత్ టైటాన్స్ కి కూడా ఇలాంటి ఒక బిగ్ షాక్ తగిలింది అన్న విషయం తెలిసిందే. ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన రెండు సీజన్లలోనే ఛాంపియన్ టీం గా అవతరించిన గుజరాత్ టైటాన్స్ కి ఏకంగా జట్టు కెప్టెన్ గా కొనసాగుతున్న హార్దిక్ పాండ్యా దూరమైన పరిస్థితి ఏర్పడింది. హార్దిక్ పాండ్యా తన పాత టీమ్ అయిన ముంబై ఇండియన్స్ లోకి వెళ్లిపోయాడు. దీంతో అతని స్థానంలో ఎలాంటి అనుభవంలేని గిల్ ను కొత్త కెప్టెన్ గా నియమించింది.

హార్దిక్ పాండ్యా వెళ్తే ఏంటి జట్టులో ఎంతోమంది కీలక ఆటగాళ్లు ఉన్నారు. వాళ్ళు రాణిస్తే ఇక గుజరాత్కు తిరుగు ఉండదని ఆ టీం అభిమానులు అందరూ కూడా అనుకున్నారు. అయితే గుజరాత్ టైటాన్స్ జట్టుకి మరో ఎదురు దెబ్బ తగలడం ఖాయం అన్నది తెలుస్తోంది. ఇప్పటికే కెప్టెన్ పాండ్యని కోల్పోయిన గుజరాత్ టైటాన్స్ ఇక మరో స్టార్ ప్లేయర్ ను కూడా కోల్పోతుందట. ఆ జట్టు స్టార్ బౌలర్ షమిని ట్రేడింగ్ కోసం మరో ఫ్రాంచైజీ సంప్రదించినట్లు సమాచారం. జిటి సి ఓ ఓ అరవింద్ సింగ్ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. ట్రేడింగ్ కోసం ఆటగాళ్లను ఫ్రాన్సిలు నేరుగా సంప్రదించడం తప్పు అంటూ మండిపడ్డాడు. ఐపీఎల్ ట్రేడింగ్ విండో ఈనెల 12వ తేదీన ముగుస్తుంది. ఈ క్రమంలోనే ఇక షమీగుజరాత్ టైటాన్స్ లో ఉంటాడా లేదంటే మరో టీం లోకి మారతాడ అన్నది ఆసక్తికరంగా మారిపోయింది.

# మెల్‌బోర్న్ స్టార్స్‌కు ఊహించని షాక్.. మ్యాక్స్‌వెల్‌కు గాయం



గురువారం నుంచి బ్రిస్బేన్ వేదికగా మొదలైన బిగ్‌బాష్ లీగ్ (బీబీఎల్) లో మెల్‌బోర్న్ స్టార్స్‌కు ఊహించని షాక్ తాకింది. మెల్‌బోర్న్ స్టార్స్ సారథి, ఆసీస్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ గాయపడటంతో అతడు ఆ జట్టు ఆడబోయే తర్వాతి మ్యాచ్ నుంచి తప్పుకున్నాడు.

ఈ విషయాన్ని ఆ జట్టు అధికారిక ట్విటర్ ఖాతాలో వెల్లడించింది. బీబీఎల్‌లో భాగంగా మెల్‌బోర్న్ స్టార్స్.. ఈనెల 11న పెర్త్ స్కాచర్స్‌తో రెండో మ్యాచ్ ఆడనుంది.

మ్యాక్స్‌వెల్ గైర్హాజరీపై మెల్‌బోర్న్ స్టార్స్ ఎక్స్ (ట్విటర్) ఖాతా వేదికగా స్పందిస్తూ.. 'మెల్‌బోర్న్ స్టార్స్ సారథి గ్లెన్ మ్యాక్స్‌వెల్ బుధవారం పెర్త్ స్కాచర్స్‌తో జరుగనున్న మ్యాచ్‌కు మోచేతి గాయం కారణంగా దూరమయ్యాడు. అతడి ఆరోగ్య పరిస్థితిపై మేం అప్డేట్స్ అందజేస్తాం' అని పేర్కొంది. ఇటీవలే వన్డే ప్రపంచకప్ గెలిచిన ఆసీస్ జట్టులో తనదైన బ్యాటింగ్, బౌలింగ్‌తో సేవలందించిన మ్యాక్సీ.. భారత్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా మూడో మ్యాచ్‌లో తనదైన బ్యాటింగ్‌తో చెలరేగి మ్యాచ్‌ను గెలిపించిన విషయం తెలిసిందే. అయితే బీబీఎల్ ఓపెనింగ్ మ్యాచ్‌లో భాగంగా.. గురువారం బ్రిస్బేన్ హీట్ తో జరిగిన మ్యాచ్‌లో మ్యాక్సీ బంతితోనే గాక బ్యాట్‌తో కూడా విఫలమయ్యాడు. తొలుత బ్యాటింగ్ చేసిన బ్రిస్బేన్.. నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 214 పరుగుల భారీ స్కోరుచేసింది. మూడు ఓవర్లు వేసిన మ్యాక్సీ.. 44 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. అనంతరం మెల్‌బోర్న్ స్టార్స్.. భారీ ఛేదనలో 111 పరుగులకే కుప్పకూలింది. మ్యాక్స్‌వెల్.. 14 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 23 పరుగులు చేశాడు.

# కోహ్లీ జీవితంలో.. ఆ రికార్డు బ్రేక్ చేయలేడు




విరాట్ కోహ్లీని రికార్డుల రారాజు అని పిలుస్తూ ఉంటారు ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులు. అయితే అతనికి ఇలాంటి బిరుదు ఊరికే రాలేదు. అందరి క్రికెటర్ల లాగానే అతను కూడా ఎలాంటి అంచనాలు లేకుండా వరల్డ్ క్రికెట్లోకి అడుగు పెట్టాడు.కానీ అతి తక్కువ సమయంలోనే అందరిలాంటి ఆటగాడిని కాదు అన్న విషయాన్ని నిరూపించాడు. ఏకంగా క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే ఆటగాడిని అన్న విషయాన్ని తన ఆటతీరుతో అందరికీ అర్థమయ్యేలా చేశాడు. అంతర్జాతీయక్రికెట్ లోకి అడుగుపెట్టిన కొన్ని రోజుల్లోనే రికార్డుల వేట మొదలెట్టాడు విరాట్ కోహ్లీ. ఈ క్రమంలోనే తన అద్భుతమైన ఆట తీరుతో ఎంతో మంది లెజెండ్స్ రికార్డును బద్దలు కొడుతూ వచ్చాడు. అయితే చాలామంది మాజీ క్రికెటర్లు కెరియర్ కాలం మొత్తంలో సాధించిన రికార్డులను విరాట్ కోహ్లీ మాత్రం అతి తక్కువ సమయంలోనే బ్రేక్ చేయడంలోనే అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకున్నాడు విరాట్ కోహ్లీ అనడంలో అతిశయోక్తి లేదు. ఇక ఇటీవలే వన్డే ఫార్మాట్లో విరాట్ కోహ్లీ ఏకంగా 49 సెంచరీల రికార్డును అందుకున్నాడు. ఈ క్రమంలోనే అటు సచిన్ టెండూల్కర్ సాధించిన రికార్డును కూడా బద్దలు కొట్టేసాడు అని చెప్పాలి. అయితే సెంచరీల విషయంలో నేటితరం స్టార్ క్రికెటర్లలో ఎవరు కూడా కోహ్లీ రికార్డుకు చేరువలో కూడా లేరు అని చెప్పాలి. ఇక ఇదే విషయం గురించి వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ బ్రియాన్ లారా మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సచిన్ టెండూల్కర్ 49 వన్డే సెంచరీ రికార్డును బ్రేక్ చేసిన విరాట్ కోహ్లీ త్వరలోనే 100 సెంచరీల రికార్డును కూడా బద్దలు కొడతాడు అంటూ అభిమానులు అనుకుంటున్న వేల ఇలాంటి సమయంలో లారా మాత్రం అది అంత సులువు కాదు అంటూ చెబుతున్నాడు. కోహ్లీ ఖాతాలో ప్రస్తుతం 80 సెంచరీలు ఉన్నాయి. సచిన్ రికార్డుకు చేరువ కావాలంటే మరో 20 సెంచరీలు చేయాలి ఏడాదికి ఐదు సెంచరీలు అనుకున్న 100 సెంచరీలు చేరడానికి నాలుగేళ్ల సమయం పడుతుంది. అప్పటికి విరాట్ కోహ్లీకి 39 ఏళ్లు వస్తాయి. అందుకే సచిన్ 100 సెంచరీల రికార్డును బ్రేక్ చేయడం చాలా కష్టం అంటూ బ్రియాన్ లారా కామెంట్ చేశాడు.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో.. సత్తా చాటిన కెప్టెన్ రోహిత్?




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేస్తే అది అతిశయోక్తి అవుతుంది. ఎందుకంటే ఇప్పటికే ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులందరికీ కూడా రోహిత్ సుపరిచితుడే.అంతలా తన ఆటతీరుతో వరల్డ్ క్రికెట్లో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు అని చెప్పాలి. ఒకప్పుడు భారత జట్టులో కీలక ప్లేయర్గా కొనసాగుతూ జట్టు విజయాల కోసం వీరోచిత పోరాటం చేస్తూ ఉండేవాడు రోహిత్ శర్మ. అయితే ఇక ఇప్పుడు ఆటగాడిగా మాత్రమే కాదు సారధిగా కూడా జట్టును విజయపతంలో ముందుకు నడిపిస్తున్నాడు అని చెప్పాలి. అయితే భారత జట్టు తరపున ఓపెనర్ గా బరిలోకి దిగే రోహిత్ శర్మ బ్యాటింగ్లో సృష్టించే విధ్వంసం గురించి మాటల్లో వర్ణించడం చాలా కష్టం. ఎందుకంటే ప్రత్యర్థి బౌలర్ల వెన్నులో వణుకు పుట్టించడంలో రోహిత్ శర్మను మించిన బ్యాట్స్మెన్ లేరు అనడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే ఇక క్రీజులో కుదురుకున్నాడు అంటే చాలు సిక్సర్లు ఫోర్లతో చెలరేగిపోతూ ఏకంగా స్కోర్ బోర్డుకు సైతం ఆయాసం వచ్చే విధంగా పరుగులు చేస్తూ దూసుకుపోతూ ఉంటాడు. అందుకే ఐసీసీ ర్యాంకింగ్స్ లో కూడా ఎప్పుడు మంచి ర్యాంకును సొంతం చేసుకుంటూ ఉంటాడు రోహిత్ శర్మ. అయితే ఇప్పటికే ఐసీసీ విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్ లో టాప్ టెన్ లో చోటు సంపాదించుకున్న రోహిత్ శర్మ.. ఇక ఇటీవల ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్ లోను సత్తా చాటాడు అని చెప్పాలి. ఏకంగా ఈ ర్యాంకింగ్స్ లో టాప్ టెన్ లో చోటు సంపాదించుకున్నాడు. ఇక మరో విశేషం ఏమిటంటే.. ఇలా టాప్ టెన్ లో చోటు సంపాదించుకున్న ఏకైక భారత ఆటగాడిగా కొనసాగుతూ ఉన్నాడు రోహిత్ శర్మ. కేన్ విలియమ్సన్, రూట్, స్మిత్ తొలి మూడు స్థానాల్లో ఉండగా రోహిత్ పదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆల్ రౌండర్లలో జడేజా మొదటి స్థానంలో ఉంటే ఇక బౌలర్లలో అశ్విన్ అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు అని చెప్పాలి.

# కోహ్లీ స్థానంలో ఇషాన్ కిషన్?




2023 వన్డే వరల్డ్ కప్ ముగిసింది. అయితే ఈ ప్రపంచ కప్ ట్రోఫీ గెలుస్తుంది అనుకున్న టీమిండియా వరుస విజయాలు సాధిస్తూ దూసుకుపోయిన.. ఇక ఫైనల్ మ్యాచ్లో మాత్రం తడబడి ఓటమితో నిరాశపరిచింది. అయితే ఇక ఇప్పుడు బీసీసీఐ 2024 t 20వరల్డ్ కప్ ను టార్గెట్ కప్ పెట్టుకొని ముందుకు సాగుతుంది. ఈ క్రమంలోనే జట్టును ఇప్పటినుంచి ఎంతో పటిష్టంగా మార్చుకునేందుకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ ఉంది అని చెప్పాలి. అయితే సీనియర్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు టి20 వరల్డ్ కప్ నేపథ్యంలో మళ్లీ పొట్టి ఫార్మాట్లో అడుగు పెడతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారిపోయింది.అయితే ఇక టి20 వరల్డ్ కప్ కోసం కెప్టెన్గా రోహిత్ శర్మ ఉంటే బాగుంటుంది అని అటు ఎంతో మంది మాజీ క్రికెటర్లు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే బీసీసీఐ పెద్దలు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నట్లు సమాచారం. దీంతో రోహిత్ మళ్లీ పొట్టి ఫార్మాట్ కెప్టెన్సీ చేపట్టే అవకాశం ఉంది. కానీ కోహ్లీ మాత్రం టి20 ఫార్మాట్లోకి వస్తాడా లేదా అనే విషయంపై అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే విరాట్ అటు టి20 లోకి వచ్చేందుకు సుముఖంగా లేడు అన్న వార్తలు కూడా వస్తున్నాయి. ఈ క్రమంలోనే అతనికి ప్రత్యామ్నాయం వెతికే పనిలో పడిందట బీసీసీఐ. ఈ క్రమంలోనే కోహ్లీ ఆడే మూడవ స్థానంలో ఎవరిని బ్యాట్స్మెన్ గా బరిలోకి దింపితే బాగుంటుంది అని దానిపై కసరతులు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలోనే 2024 20వరల్డ్ కప్ కోసం ఇషాన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇషాన్ కిషన్ లాంటి బ్యాటింగ్ నెంబర్ మూడు స్థానంలో ఆడితే మొదటి నుంచే ప్రత్యర్థి టీం పై ఒత్తిడి పెంచవచ్చు అని టీ మేనేజ్మెంట్ భావిస్తుందట. దీంతో కోహ్లీ స్థానంలో అతని ఆడించాలని సెలెక్టర్లు ప్లాన్ చేస్తున్నట్లు క్రికెట్ వర్గాల నుంచి సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# సౌత్ ఆఫ్రికాపై గెలవడం.. అంత ఈజీ కాదు



వరల్డ్ కప్ ముగిసిన తర్వాత భారత జట్టు వరుసగా ద్వైపాక్షిక సిరీస్ లతో బిజీబిజీగా ఉంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రపంచకప్ టోర్నీ ముగిసిన కేవలం రోజుల వ్యవధిలోనే ఆస్ట్రేలియాతో టి20 సిరీస్ ఆడటం మొదలుపెట్టింది టీం ఇండియా.ఇక ఈ సిరీస్ కు సీనియర్లకు విశ్రాంతి ఇవ్వడంతో సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీ లో యువ ఆటగాళ్లతో కూడిన టీమిండియా బరిలోకి దిగి ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించింది. ఈ సిరీస్లో ఏకంగా 4–2 తేడాతో ఘనవిజయాన్ని అందుకున్న టీమిండియా సిరీస్ కైవసం చేసుకుంది అని చెప్పాలి. అయితే ఇక ఈ సిరీస్ ముగిసిందో లేదో ఇప్పుడు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమైంది భారత జట్టు.

ఇక ఈ పర్యటనలో భాగంగా ప్రోటీస్ జట్టుతో మూడు ఫార్మట్లలో కూడా ద్వైపాక్షిక సిరీస్ లు ఆడబోతుందే అని చెప్పాలి. ఇక ఇప్పటికే ఈ మూడు ఫార్మాట్లలో సిరీస్ లు ఆడబోయే జట్టు వివరాలను కూడా బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. టి20 ఫార్మాట్కు సూర్య వన్డేలకు కేఎల్ రాహుల్ టెస్టులకు రోహిత్ శర్మ సారధ్య బాధ్యతలు వహించబోతున్నారు. అయితే ప్రొటీస్ గడ్డపై ఉండే బౌన్సి పిచ్ లపై ఇక ఆ టీం బౌలర్లను ఎదుర్కోవడం టీమిండియా కు కాస్త కఠినమైన సవాలు లాంటిదే అని చెప్పాలి. అయితే ఇటీవల ఇదే విషయం గురించి టీమిండియా కోచ్ గా వ్యవహరిస్తున్న ద్రావిడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసేసాడు. దక్షిణాఫ్రికా పై గెలవడం అంత ఈజీ కాదు అంటూ చెప్పుకొచ్చాడు. రాహుల్ ద్రావిడ్ సౌత్ ఆఫ్రికా పిచ్ లపై బ్యాటింగ్ చేయడం భారత బ్యాట్స్మెన్ లకు ఒక సవాలు లాంటిదే. గత రికార్డులు చూసుకుంటే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ముఖ్యంగా జోహాన్నస్ బర్గ్, సెంచూరియన్ పిచ్ లలో బ్యాటింగ్ చేయడం ఇంకా కష్టం. ప్రత్యేక ప్రణాళికలతో ఆడితేనే పరుగులు రాబడతారు. ప్రతి ఒక్కరి కోసం ప్రత్యేకమైన ప్రణాళిక సిద్ధం చేసాం అంటూ రాహుల్ ద్రావిడ్ చెప్పుకొచ్చాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**